

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 227 సోమవారం 17 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar




## విద్యార్థుల గొంతును ఇకపై ఎవరూ అణచలేరు

- 'మోదీ హింసాత్మక పాలనకు ఎదురు నిలిచిన యువత'
- విద్యార్థినుల ధైర్యాన్ని ప్రశంసించిన రాహుల్
- పేపర్ లీకులపై ఆందోళన చేసిన విద్యార్థులకు పోలీసుల వేధింపులంటూ రాహుల్ ఆరోపణలు
- శాంతి, ప్రేమ, హాస్యాన్ని ఆయుధాలుగా చేసుకుని యువత తమ గళాన్ని వినిపించింది.

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- శాసన సభలో కూటమి.. మండలిలో వైసీపీ.. బయట జగన్
- అసెంబ్లీకి దూరంగా ఉండాలని వైసీపీ నిర్ణయం
- 'సభకు వస్తే డీఎస్సీ సహా ప్రతి ఆరోపణకూ సమాధానం ఇప్పిస్తా' అంటున్న స్పీకర్ అయ్యన్న
- ప్రతిపక్ష హోదాపై ఎవరి వాదన వారిదే.. మరోసారి రాజకీయ రగడ
- ప్రజా సమస్యలు, అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు సిద్ధమవుతున్న ప్రభుత్వం
- మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధంగా వైసీపీ




**అమరావతి**

రాష్ట్ర రాజకీయాలకు మరోసారి శాసనసభ వేదిక సిద్ధమైంది. సోమవారం నుంచి రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సమావేశాల ఎజెండా, పనిదినాలు, చర్చకు వచ్చే అంశాలు ఒకవైపు ఆసక్తి రేపుతుండగా.. మరోవైపు ప్రధాన ప్రతిపక్ష పార్టీ వైసీపీ అనుసరించబోతున్న వ్యూహం రాజకీయంగా చర్చనీయాంశమవుతోంది. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాబోమని ఇప్పటికే ప్రకటించారు. అయితే శాసనమండలిలో మాత్రం వైసీపీ ప్రతినిధులు హాజరై ప్రభుత్వాన్ని నిలదీయనున్నారు. దీంతో ఈసారి 'సభలో కూటమి.. మండలిలో వైసీపీ.. బయట జగన్' అన్నట్లుగా రాజకీయ చిత్రం కనిపించనుంది.సాధారణంగా అసెంబ్లీ సమావేశాలంటే అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రశ్నలు--సమాధానాలు, ఆరోపణలు--ప్రత్యారోపణలు, వాడీవేడి చర్చలు కనిపిస్తాయి. కానీ ఈసారి అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు లేకుండానే సమావేశాలు - మిగతా3లో



## వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ రన్‌కు తొలగుతున్న అడ్డంకి

- చివరి దశకు చేరిన టీబీఎం తొలగింపు
- చురుగ్గా సాగుతున్న పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పనులు
- తుది దశకు చేరుకున్న టన్నెల్ బోరింగ్ యంత్రం తొలగింపు పనులు
- ఈ నెల 22న ట్రయల్ రన్ నిర్వహించేందుకు అధికారుల ఏర్పాట్లు

**మార్కాపురం**

మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల మండలం కొత్తూరు గ్రామంలో పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే రెండో సొరంగం తవ్వేందుకు వినియోగించిన టీబీఎం (టన్నెల్ బోరింగ్ యంత్రం) తొల గింపు పనులు చివరి దశకు చేరుకున్నాయి. 18.89 కిలోమీటర్ల మేర రెండో సొరంగం తవ్వేందుకు ఈ యంత్రంతో 2009లో పనులు ప్రారంభించారు. 11.84 కిలోమీటర్ల మేర తవ్వకం పనులు 2019 వరకు కొనసాగాయి. ఆ తర్వాత - మిగతా3లో



## వందేమాతరం గేయాన్ని కాంగ్రెస్ అవమానించింది

- వారికి క్షమాపణలు చెప్పాలి' అమిత్ షా డిమాండ్
- ప్రజలు, గేయరచయిత బంకించంద్ర ఛటోపాధ్యాయకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే వందేమాతరంను కాంగ్రెస్ విస్మరించిందని విమర్శ

## 'నా మిత్రులు నన్ను కలవడానికి వచ్చాయి'

ఎర్రకోటకు వెళ్లే ముందు ఆవులు, నెమళ్లతో మోదీ ముచ్చట్లు

ఎర్రకోటకు బయలుదేరే ముందు జంతు మిత్రులతో ప్రధాని మోదీ ఆత్మీయ క్షణాలు

ఆవులు, నెమళ్లకు ఆహారం అందిస్తూ, వాటితో ముచ్చటించిన ప్రధాని



## విశాఖకు విమానాల రాకపోకలు బంద్

ఇవాళ అర్ధరాత్రి నుంచి విశాఖ విమానాశ్రయం సేవలు సమాప్తం

భోగాపురం విమానాశ్రయం నుంచి ఆగస్టు 17 నుంచి విమాన రాకపోకలు ప్రారంభం

ఈ నేపథ్యంలో విశాఖ విమానాశ్రయం నుంచి విమానాలు నిలిపివేత



**అమరావతి**

ప్రతి ప్రాంతానికి ఒక చరిత్ర ఉంటుంది. అంతేకాకుండా, దానితో ముడిపడి ఉన్న ప్రత్యేక అనుభవాలు, అనుభూతులు ఉంటాయి. ఒక ప్రదేశం ఇకపై అక్కడ ఉండదని హఠాత్తుగా తెలిస్తే. తలచుకుంటూనే మనసంతా ఏదోలా ఉంది కదూ. ఇదంతా విశాఖ విమానాశ్రయం గురించే. ఎందుకంటే దీనికి 80 సంవత్సరాల చరిత్ర ఉంది. నేటి అర్ధరాత్రి నుంచి విశాఖ ఎయిర్?పోర్ట్? సేవలు సమాప్తం కానున్నాయి. దీంతో ఈ విషయాన్ని - మిగతా3లో




## ప్రధాని చేసిన మేధో నక్సల్స్ వ్యాఖ్యలు విపక్షాలను ఉద్దేశించి కాదు

- నక్సల్స్‌కు మద్దతిచ్చేవారిని, రాజ్యాంగాన్ని తిరస్కరించేవారినే అన్నట్లు వెల్లడి
- ఈ మేరకు ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు
- మోదీపై కాంగ్రెస్ సీనియర్ నేత విమర్శలు

# పట్టణాభివృద్ధికి ప్రభుత్వం భారీ ప్రణాళికలు

- రూ.5,940 కోట్ల విలువైన ప్రాజెక్టులు కేంద్రానికి ప్రతిపాదన
- కేంద్రం పరిశీలనలో రెండో విడత 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్' ప్రాజెక్టులు
- రూ.5,940 కోట్ల విలువైన ప్రాజెక్టులు కేంద్రానికి ప్రతిపాదన
- నాలుగు ప్రధాన నగరాలతో పాటు 59 పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూడీఎఫ్) రెండో విడత కింద ఏకంగా రూ.5,940 కోట్ల విలువైన ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. నాలుగు ప్రధాన నగరాలతో పాటు 59 పురపాలక సంఘాల్లో తాగునీరు, డ్రైనేజీ, మురుగునీటి వ్యవస్థలు, పార్కింగ్ తదితర మౌలిక వసతులను మెరుగుపరిచేలా ప్రాజెక్టులు రూపొందిం చారు. పట్టణాల అభివృద్ధికి కేంద్రం ప్రకటించిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రెండో విడతలో భాగంగా రూ.5,940 కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టుల ప్రతిపాదనలను కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖకు పంపింది. ఇప్పటికే దిల్లీలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ ప్రతిపాదనలపై చర్చ జరిగింది. డీపీఆర్‌లు సిద్ధం చేసిన తర్వాత మరోసారి కేంద్రంతో సమావేశం నిర్వహించనున్నారు. వాటా నిధుల కోసం హడ్కో రుణం విజయవాడ, నెల్లూరు, గుంటూరు, రాజమహేంద్రవరంతోపాటు మరో 59 పురపాలక సంఘాల్లో రెండో విడతలో ప్రతిపాదించిన ప్రాజెక్టులకు సమకూర్చాల్సిన వాటా నిధుల కోసం ప్రభుత్వం హడ్కో నుంచి రుణం తీసుకోనుంది. నగరపాలక సంస్థల్లో మున్సిపల్ బాండ్ల ద్వారా నిధులు సమీకరించే అవకాశం ఉంది. హడ్కో రుణం ప్రతిపాదనలు ఆర్థికశాఖ పరిశీలనలో ఉన్నాయి. - మిగతా3లో

## పార్లమెంట్‌ను అణచివేసి రబ్బర్ స్టాంప్‌గా మార్చలేరు

- ఆ ప్రశ్నలను తిరస్కరించడంపై సీజేపీ ఫైర్
- ప్రజాస్వామ్య పాలనలో 'ప్రశ్నోత్తరాల సమయం' అత్యంత కీలకమైనది
- అడ్డుకోవడం ద్వారా కార్యనిర్వాహక వర్గాన్ని ప్రజల నిఘా నుంచి ప్రభుత్వం రక్షిస్తోంది
- నిరసనల్లో పోలీసుల చర్యల గురించి హోం మంత్రి అమిత్ షా పార్లమెంటును ఉద్దేశించి నేరుగా ఎందుకు మాట్లాడలేదని సౌరవ్ దాస్ ప్రశ్న



# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

సాగనున్నాయి. దీంతో సభలో ప్రభుత్వం ఏ అంశాలను ముందుకు తెస్తుంది? వైసీపీ చేస్తున్న ఆరోపణలకు అధికార పక్షం సభా వేదికగా ఎలాంటి సమాధానాలు ఇస్తుంది? మరోవైపు సభకు దూరంగా ఉన్న జగన్ ప్రభుత్వంపై ఎలాంటి రాజకీయ దాడి కొనసాగిస్తారు? అన్నది ఆసక్తికరంగా మారింది.

**జగన్ రూటే సెపరేటు**

ప్రతిపక్ష నేత హోదా అంశంపై జగన్ తన వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశారు. అసెంబ్లీలో తమ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా సమావేశాలకు హాజరుకావడంలో అర్థం లేదన్నది వైసీపీ వాదన. అందుకే తాను మాత్రమే కాకుండా పార్టీ ఎమ్మెల్యేలు కూడా సమావేశాలకు హాజరుకాబోరని జగన్ ప్రకటించారు. సభకు దూరంగా ఉన్నప్పటికీ ప్రజా సమస్యలు, ప్రభుత్వ నిర్ణయాలు, ఎన్నికల హామీల అమలు తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కొనసాగిస్తామని వైసీపీ చెబుతోంది. ఇక్కడే అధికార కూటమి, వైసీపీ మధ్య ప్రధాన రాజకీయ వివాదం నెలకొంది. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలను ప్రస్తావించాలని అధికార పక్షం అంటుంటే.. ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన హోదా, హక్కుల విషయంలో ప్రభుత్వం రాజకీయంగా వ్యవహరిస్తోందన్నది వైసీపీ వాదన. ఈ రెండు వాదనల మధ్య అసెంబ్లీ సమావేశాలు మరోసారి రాజకీయ వేదికగా మారనున్నాయి.

**అయ్యన్న సవాల్‌తో మరింత వేడి**

ఈ నేపథ్యంలో అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వేడిని మరింత పెంచాయి. జగన్ అసెంబ్లీకి వచ్చి వైసీపీ చేస్తున్న ఆరోపణలను సభలో ప్రస్తావించాలని ఆయన సూచించారు. డీఎస్సీతో సహా వైసీపీ లేవనెత్తే ప్రతి అంశంపైనా సంబంధిత మంత్రులు, ప్రభుత్వం చేత సమాధానాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. సభ వెలుపల ఆరోపణలు చేయడం కంటే సభకు వచ్చి ప్రశ్నిస్తే ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నది స్పీకర్ వాదన. దీంతో 'ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నప్పుడు సభకు వచ్చి ఎందుకు ప్రశ్నించడం లేదు?' అన్న ప్రశ్నను అధికార కూటమి వైసీపీ వైపు సంధించే అవకాశముంది.

**హోదాపైనే పట్టు**

మరోవైపు ప్రతిపక్ష నేత హోదా విషయంలోనూ స్పీకర్ తన వైఖరిని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం అవసరమైన సంఖ్యాబలం లేనప్పుడు ప్రతిపక్ష హోదా ఇవ్వడం సాధ్యం కాదని ఆయన చెబుతున్నారు. వైసీపీ మాత్రం ఈ వాదనను అంగీకరించడం లేదు. ప్రతిపక్షంలో అత్యధిక స్థానాలున్న పార్టీ నాయకుడికి ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని వాదిస్తోంది.

దీంతో అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే అంశాలతో పాటు 'జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా' వ్యవహారం కూడా సభ వెలుపల ప్రధాన రాజకీయ చర్చగా కొనసాగనుంది. అధికార కూటమి, వైసీపీ రెండూ ఈ అంశాన్ని తమ తమ రాజకీయ వాదనకు అనుకూలంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాయి.

**డీఎస్సీ.. హాట్ టాపిక్**

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో డీఎస్సీ అంశం ప్రధాన చర్చనీయాంశాల్లో ఒకటిగా మారింది. డీఎస్సీ నియామకాల విషయంలో అక్రమాలు జరిగాయని వైసీపీ ఆరోపిస్తోంది. ముఖ్యంగా కొన్ని నియామకాల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించలేదంటూ ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ఈ ఆరోపణలను తిప్పికొడుతోంది. ఇదే అంశాన్ని సభలో ప్రస్తావిస్తే పూర్తి వివరాలతో సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న సంకేతాలు అధికార పక్షం నుంచి వస్తున్నాయి. స్పీకర్ కూడా డీఎస్సీ సహా అన్ని అంశాలపై సమాధానాలు ఇప్పిస్తానని ప్రకటించడంతో ఈ అంశం మరింత రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరుకాకపోవడంతో డీఎస్సీపై నేరుగా ప్రశ్నలు--సమాధానాల రూపంలో అధికార, ప్రతిపక్షాల మధ్య చర్చ జరిగే అవకాశం ఉండదు. ప్రభుత్వం సభలో తన వాదనను వినిపిస్తే.. వైసీపీ సభ వెలుపల నుంచి దానికి కౌంటర్ ఇచ్చే పరిస్థితి కనిపిస్తోంది.

**మండలిలో మాత్రం ముఖాముఖి**

అసెంబ్లీకి దూరంగా ఉండాలని నిర్ణయించిన వైసీపీ.. శాసనమండలిలో మాత్రం తన బలాన్ని ఉపయోగించుకోవాలని చూస్తోంది. పార్టీ ఎమ్మెల్సీలు సమావేశాలకు హాజరై ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలపై ప్రశ్నలు సంధించనున్నారు. దీంతో ఈసారి అధికార, ప్రతిపక్షాల మధ్య అసలు ముఖాముఖి రాజకీయ పోరు మండలిలోనే కనిపించే అవకాశం ఉంది. డీఎస్సీ, విద్య, ఉద్యోగాలు, రైతుల సమస్యలు, సంక్షేమ పథకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తదితర అంశాలను మండలిలో వైసీపీ ప్రస్తావించే అవకాశముంది. ప్రభుత్వం కూడా ప్రతిపక్ష ఆరోపణలకు సమాధానం ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. దీంతో అసెంబ్లీ కంటే మండలి సమావేశాలు వాడీవేడిగా సాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**ప్రభుత్వం ఏం చెబుతుంది?**

అసెంబ్లీ సమావేశాలను ప్రభుత్వం కూడా రాజకీయంగా కీలక వేదికగా ఉపయోగించుకునే అవకాశముంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, ఎన్నికల హామీల అమలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, పెట్టుబడులు, ఉద్యోగ కల్పన తదితర అంశాలను సభ ద్వారా ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతోంది. అమరావతి రాజధాని నిర్మాణ పనులు, పోలవరం, రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం ప్రస్తావించే అవకాశముంది. గత ప్రభుత్వ పాలనతో ప్రస్తుత పరిస్థితులను పోల్చుతూ అధికార పక్ష సభ్యులు వైసీపీపై ఎదురుదాడికి దిగే అవకాశమూ లేకపోలేదు.

**సభలో ప్రతిపక్షం లేకపోతే..?**

ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి దూరంగా ఉండటం సహజంగానే రాజకీయ చర్చకు దారితీస్తోంది. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించడం, ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురావడం, అధికార పక్షాన్ని జవాబుదారీగా నిలబెట్టడం ప్రతిపక్షం ప్రధాన బాధ్యతల్లో ఒకటని అధికార కూటమి నేతలు వాదిస్తున్నారు. వైసీపీ మాత్రం సభలో తమకు తగిన హోదా, అవకాశాలు కల్పించకుండా కేవలం హాజరు కావాలని కోరడం సరికాదని చెబుతోంది. దీంతో 'సభకు ఎందుకు రావడం లేదు?' అన్న అధికార పక్ష ప్రశ్నకు.. 'ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వడం లేదు?' అన్న ప్రశ్నతో వైసీపీ సమాధానం ఇస్తోంది. సమావేశాల సమయంలో ఈ రాజకీయ సంవాదం మరింత ముదిరే అవకాశముంది.

బీఏసీలో ఎజెండా ఖరారు

సభ ప్రారంభానికి ముందు జరిగే బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో శాసనసభ పనిదినాలు, ఎజెండాపై నిర్ణయం తీసుకోనున్నారు. ఎన్ని రోజులు సమావేశాలు నిర్వహించాలి? ఏ అంశాలను చర్చకు తీసుకోవాలి? ప్రభుత్వం ఎన్ని బిల్లులు ప్రవేశపెట్టనుంది? ప్రశ్నోత్తరాలు, స్వల్పకాలిక చర్చలు, ఇతర శాసన వ్యవహారాలకు ఎంత సమయం కేటాయించాలి? వంటి అంశాలు బీఏసీలో ఖరారు కానున్నాయి. ప్రొవిజనల్ షెడ్యూల్ ప్రకారం సమావేశాలు నాలుగు రోజుల పాటు సాగనున్నప్పటికీ బీఏసీ నిర్ణయమే కీలకం కానుంది. ప్రభుత్వం తీసుకురానున్న బిల్లులు, తీర్మానాలు కూడా సమావేశాల రాజకీయ ప్రాధాన్యాన్ని నిర్ణయించనున్నాయి.బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో శాసనసభ పనిదినాలు, ఎజెండాపై నిర్ణయం తీసుకోనున్నారు. ఎన్ని రోజులు సమావేశాలు నిర్వహించాలి? ఏ అంశాలను చర్చకు తీసుకోవాలి? ప్రభుత్వం ఎన్ని బిల్లులు ప్రవేశపెట్టనుంది? ప్రశ్నోత్తరాలు, స్వల్పకాలిక చర్చలు, ఇతర శాసన వ్యవహారాలకు ఎంత సమయం కేటాయించాలి? వంటి అంశాలు బీఏసీలో ఖరారు కానున్నాయి. ప్రొవిజనల్ షెడ్యూల్ ప్రకారం సమావేశాలు నాలుగు రోజుల పాటు సాగనున్నప్పటికీ బీఏసీ నిర్ణయమే కీలకం కానుంది. ప్రభుత్వం తీసుకురానున్న బిల్లులు, తీర్మానాలు కూడా సమావేశాల రాజకీయ ప్రాధాన్యాన్ని

# జెండా, అజెండా భారత్...

**విజయవాడ :** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా భావోద్వేగ పోస్ట్ చేశారు. దేశ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడమే స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ఇచ్చే నిజమైన నివాళి అని చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు."ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యం. దేశం నాకు ఏం చేసిందని కాకుండా, దేశానికి నేను ఏం చేయగలనని ప్రతి ఒక్కరూ 'అనే నేను..' సంకల్పంతో ఆలోచించాలి" అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి చేతిలో జాతీయ జెండా, గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.2047 నాటికి 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్ర' సాధించాలన్న లక్ష్యంలో అందరూ భాగస్వాములు కావాలని చంద్రబాబు కోరారు. 0వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు. "ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యం. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమే. అందుకు 'అనే నేను...' సంకల్పంతో దేశం నాకు ఏం చేసిందని కాదు... దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించాలి. మన చేతిలో జాతీయ జెండా ఉండాలి... మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలి. 2047 నాటికి వికసిత్ భారత్... స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి. 100 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్ర్యం నుంచి సమృద్ధి వైపు... వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలి. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దాం." అని పిలుపునిచ్చారు. మన స్వాతంత్ర్య సమరయోధుల, దార్శనిక నాయకుల నుంచి శాశ్వతమైన స్ఫూర్తిని పొంది, వారి స్ఫూర్తిని దేశ నిర్మాణ కార్యంలో ముందుకు తీసుకువెళ్దాం. మన యువత స్పష్టమైన లక్ష్యంతో, నైతిక ధైర్యంతో నాయకత్వం వహించాలి. రాజకీయ విభజనలకు, సామాజిక విభేదాలకు అతీతంగా ఎదగాలి. ప్రతి పల్లెటూరు, పట్టణం, నగరంలోని ప్రతి పౌరుడు, రాబోయే తరాల కోసం బలమైన, సుసంపన్నమైన, స్వయం సమృద్ధిగల, నిజమైన వికసిత భారత్‌ను నిర్మించడానికి చిత్తశుద్ధితో తమ వంతు కృషి చేయాలి." అని రాసుకొచ్చారు. ఇది మన సమిష్టి ధర్మం అని, ఇది మన ఉమ్మడి గమ్యం అని పేర్కొన్నారు. ."100 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్ర్యం నుంచి సమృద్ధి వైపు, వికాసం నుంచి వైభవం వైపు సాగాలి. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకోవడానికి ఐక్యంగా అడుగులు వేద్దాం" అని ఆయన తెలిపారు. తన సందేశాన్ని 'జై తెలుగుతల్లి! జై హింద్!' నినాదాలతో ముగించారు

పవిత్ర బాధ్యతగా భావించాలి: పవన్

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, తమ ధైర్యం, త్యాగం, దేశభక్తితో మనం ఈరోజు అనుభవిస్తున్న స్వేచ్ఛను సాధించిన స్వాతంత్ర్య సమరయోధులకు హృదయపూర్వక నివాళులు అర్పించారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. "మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ తేలికగా తీసుకోవలసిన బహుమతి కాదని, అది మన జాతీయ ఐక్యత, ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాన్ని కాపాడటానికి చేపట్టిన ఒక పవిత్ర బాధ్యత అని వారి జీవితాలు మనకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయి.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గడిచిన దశాబ్దాల్లో, దేశం నిశ్శబ్దమైన సంకల్పంతో, అద్భుతమైన ఆశయంతో ఎదిగింది. ప్రపంచ అంతరిక్ష శక్తిగా ఆవిర్భవించడం, చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతానికి సమీపంలో చారిత్రాత్మక ల్యాండింగ్ అవ్వడం నుంచి, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించడం, యూపీఐ ద్వారా డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను సృష్టించడం, మన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడం, ప్రపంచ వేదికపై ఒక ప్రధాన ఆర్థిక శక్తిగా స్థిరపడటం వరకు – ఈ విజయాలు భారత ప్రజల ప్రతిభకు, అకుంఠిత స్ఫూర్తికి సజీవ నిదర్శనం.విభజనతో దెబ్బతిన్న దేశాన్ని వారసత్వంగా పొంది, ఐక్యత, పునర్నిర్మాణం, ప్రగతి అనే ఉన్నత మార్గాన్ని ఎంచుకున్న ఆ మహనీయ రాజనీతిజ్ఞులకు, జాతినిర్మాతలకు నేను ప్రగాఢ గౌరవంతో నమస్కరిస్తున్నాను. వారి దార్శనికత, ధైర్యసాహసాలతో, నేడు మనం గర్వంగా నివసిస్తున్న ఈ భారత్‌కు వారు పునాదులు వేశారు. దెబ్బతిన్న దేశాన్ని వారసత్వంగా పొంది, ఐక్యత, పునర్నిర్మాణం, ప్రగతి అనే ఉన్నత మార్గాన్ని ఎంచుకున్న ఆ మహనీయ రాజనీతిజ్ఞులకు, జాతినిర్మాతలకు నేను ప్రగాఢ గౌరవంతో నమస్కరిస్తున్నాను. వారి దార్శనికత, ధైర్యసాహసాలతో, నేడు మనం గర్వంగా నివసిస్తున్న ఈ భారత్‌కు వారు పునాదులు వేశారు.

# గోదావరి పుష్కరాలకు 1000 కోట్లు



**హైదరాబాద్ :** 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఈ పుష్కరాల పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలోనే పనులు ప్రారంభించి, ఆగస్టు నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో 'గోదావరి పుష్కరాలు-2027'పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కరాల ఏర్పాట్లపై శాఖల వారీగా జరుగుతున్న పురోగతిని కమిటీ సభ్యులు సమీక్షించి, అధికారులకు కీలక సూచనలు చేశారు.భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే 'టైర్-1' ప్రాంతాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కీలక ప్రాంతాల్లో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా సీనియర్ అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక డాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి, స్థానిక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులు, పండితులను భాగస్వాములను చేయాలని సూచించారు. భక్తులకు సేవ చేసేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలన్నారు. పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే పుష్కరాలు విజయవంతం అవుతాయని ఆయన పేర్కొన్నారు.హైదరాబాద్‌కు సోమవారం(ఆగస్టు 17)న ఉదయం 8.55, 10.40, మధ్యాహ్నం ఒంటిగంట, సాయంత్రం 4.25, రాత్రి 7.20, 8.40, 9.20 గంటలకు బయల్దేరనున్నాయి. దిల్లీకి ఉదయం

## పట్టణాభివృద్ధికి ప్రభుత్వం భారీ ప్రణాళికలు

-మొదటిపేజీ తరువాయి

అనుమతి రాగానే ప్రక్రియ మొదలు కానుంది.

**4 నగరాల్లో ప్రతిపాదిత ప్రాజెక్టులు**

ఈ పథకం కింద ప్రాజెక్టు అంచనా వ్యయంలో 25 శాతం నిధులను కేంద్రం గ్రాంట్‌గా అందించనుంది. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం, పురపాలక సంస్థలు సమకూర్చాల్సి ఉంటుంది. రెండో విడతలో విజయవాడకు భారీగా నిధులు ప్రతిపాదించారు. కీలక ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు రూ.600 కోట్లు, తాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేసేందుకు స్కాడా విధానం అమలుకు మరో రూ.300 కోట్లు ప్రతిపాదించారు.

నెల్లూరులో మురుగునీటిని శుద్ధి చేసి పరిశ్రమలకు వినియోగించేలా రూ.120 కోట్ల ప్రాజెక్టును ప్రతిపాదించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగునీటి కాలువల నిర్మాణానికి రెండు దశల్లో 130 కోట్ల పనులు చేపట్టాలని నిర్ణయించారు. రాజమహేంద్రవరానికి కూడా పలు కీలక ప్రాజెక్టులు ప్రతిపాదించారు. 20 కోట్లతో పీపీపీ విధానంలో మల్టీలెవెల్ కారు పార్కింగ్, 120 కోట్లతో గోదావరి రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేయనున్నారు. మరో 100 కోట్లతో పీపీపీ విధానంలో కమర్షియల్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. గుంటూరులో 300 కోట్లతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పీవీకే నాయుడు కూరగాయల మార్కెట్ అభివృద్ధికి 100 కోట్లు, తాగునీటి సరఫరా విభాగంలో స్కాడా వ్యవస్థ ఏర్పాటుకు మరో 100 కోట్లు ప్రతిపాదించారు. అయితే ఈ ప్రాజెక్టులకు రాష్ట్ర వాటా నిధులను సమకూర్చడం కీలకంగా మారింది. ఇందుకోసం హడ్కో నుంచి రుణం తీసుకునే ప్రతిపాదనలను ప్రభుత్వం సిద్ధం చేసింది. నగరపాలక సంస్థల పరిధిలో మున్సిపల్ బాండ్ల ద్వారా నిధులు సమీకరించే అవకాశాన్ని కూడా పరిశీలిస్తోంది.

## వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ రన్‌కు తొలగుతున్న అడ్డంకి

-మొదటిపేజీ తరువాయి

యంత్రంలో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో దీంతో పనులు నిలిపివేశారు.

సహజసిద్ధంగా బ్లాస్టింగ్ చేసి కాంక్రీట్ పూతతో మిగతా పనులు చేపట్టారు. ఇవి దాదాపు పూర్తికాగా, ఈ నెల 22న ట్రయల్ రన్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే, ఇక్కడ చిక్కుకుపోయిన యంత్రం బయటకు తీయడం సవాల్?గా మారింది. 180 మీటర్ల పొడవు, వెయ్యి టన్నులకుపైగా బరువు ఉన్న ఈ యంత్రాన్ని బయటకు తీసుకురావాలంటే ముక్కలుగా చేసి తరలించడం తప్ప మరో మార్గం లేదు. ఈ పనిని మే 29న ప్రత్యేక నిపుణులకు అప్పగించారు. వారు యంత్రం వెనుక వైపు నుంచి ఒక్కో భాగాన్ని వెల్డింగ్‌తో తొలగించడం ప్రారంభించారు. అనంతరం ఆ భాగాలను టిప్పర్‌లో బయటకు తీసుకొస్తున్నారు. 90 శాతం పనులు పూర్తయ్యాయి. చివరగా టీబీఎంలో ఉండే కట్టర్ హెడ్‌ను తొలగించాల్సి ఉంది. ఇందుకోసం డైమండ్ కటింగ్‌లో నైపుణ్యం ఉన్న కార్మికులను తీసుకొచ్చారు. వారంలోగా పనులన్నీ పూర్తిచేసి నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చూస్తామని ఈఈ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

**కార్మికుల భద్రతకు అధికారుల చర్యలు**

మరోవైపు టన్నెల్‌లో పనులకు వెళ్లే కార్మికుల భద్రతకు అధికారులు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. టన్నెల్‌లోకి వెళ్లే ప్రతి కార్మికుడికి ముందుగా ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్ష నిర్వహించిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. టీబీఎం తొలగింపు, గ్యాస్ కట్టింగ్ పనులు చేసే సిబ్బందికి ప్రత్యేక దుస్తులు, మాస్కులు, చెవుల రక్షణ పరికరాలు అందిస్తున్నారు. వాహనాల రాకపోకల కోసం ప్రతి 400 మీటర్లకు రెడ్ సిగ్నల్, వాహనాలు పక్కకు తప్పుకునే ప్రాంతాలు ఏర్పాటు చేశారు. కార్మికుల కోసం అంబులెన్స్‌తో పాటు మెయిన్ సైట్‌లో 24 గంటలూ వైద్యుడు అందుబాటులో ఉంటారని వెలిగొండ భద్రతా అధికారి మంజునాథ్ వివరించారు.

## విశాఖకు విమానాల రాకపోకలు బంద్

-మొదటిపేజీ తరువాయి

కొందరు నగరవాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. అంతలా వారికి దానితో అనుబంధం పెనవేసుకుపోయింది.

1941లో రెండో ప్రపంచ యుద్ధ సమయంలో విశాఖ ఎయిర్?పోర్ట్?కి పునాది పడింది. రాయల్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అవసరాల కోసం బ్రిటిష్ పాలకులు ఈ ఎయిర్ ఫీల్డ్ నిర్మించారు. 'వింటేజ్ ఆర్కిటెక్' ముప్పిడి కుటుంబానికి రన్ వే నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. 45 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఎత్తైన గుట్టలతో నిండిన ప్రాంతాన్ని వేగంగా చదును చేసి అనుకున్న సమయానికంటే ముందే రన్‌వే నిర్మించి ఇచ్చారు. తొలి పౌర విమాన రాకపోకలు (సివిల్ ఆపరేషన్స్) 1954లో ప్రారంభం కాగా నాడు రాకపోకలకు చాలా తక్కువగా అనుమతులిచ్చారు. పూర్తిస్థాయి వాణిజ్య విమాన సర్వీసులు 1981లో మొదలయ్యాయి. అప్పటి నుంచి పూర్తి సివిల్ ఎయిర్‌పోర్టుగా ఆపరేషన్స్ ప్రారంభమయ్యాయి. వ్యూహాత్మక భద్రతా కారణాలతో 1986లో భారత నావికాదళం చేతిలోకి ఈ ఎయిర్?పోర్ట్? వెళ్లింది. 1991లో దీనికి 'ఐఎన్ఎస్ డేగ' అని నామకరణం చేశారు. అప్పటి నుంచి నేవీ నియంత్రణలో ఉంటూ పౌర విమాన సర్వీసులు నడుపుతున్నారు.

పాత రన్‌వే కేవలం ఆరు వేల అడుగులు మాత్రమే ఉండటంతో పెద్ద విమానాల ల్యాండింగ్‌కు ఇబ్బందులు ఎదురయ్యేవి. దీన్ని అధిగమించడానికి 10,007 అడుగుల రన్‌వేను నిర్మించి 2007 జూన్ 15న ప్రారంభించారు. దీంతో బోయింగ్ 737, ఎయిర్‌బస్ ఏ320 వంటి భారీ వాణిజ్య విమానాల రాకపోకలకు మార్గం సుగమమైంది. రూ.95 కోట్లతో సరికొత్త ఇంటిగ్రేటెడ్ ప్యాసింజర్ టెర్మినల్ భవనాన్ని 2009 ఫిబ్రవరి 20న ప్రారంభించారు. ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ (ఐఎల్ఎస్) రాత్రివేళల్లో విమానాలు దిగే సాంకేతికత (నైట్ ల్యాండింగ్) 2012లో అందుబాటులోకి వచ్చింది. అదే సంవత్సరం ఎయిర్ ఇండియా సింగపూర్‌కు మొట్టమొదటి అంతర్జాతీయ సర్వీసు ప్రారంభించడంతో విశాఖ గ్లోబల్ ఏవియేషన్ మ్యాప్‌లో నిలిచింది. మరోవైపు విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సోమవారం (ఆగస్టు 17) నుంచి విమాన రాకపోకలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో విశాఖ ఎయిర్?పోర్ట్? నుంచి షెడ్యూల్ విమానాలను నిలిపేస్తున్నట్లు పౌరవిమానయానశాఖ ఇప్పటికే ప్రకటించింది. 30 సంవత్సరాల పాటు వైజాగ్ విమానాశ్రయం నుంచి (ఐఎన్ఎస్ డేగ) సివిల్ ఎన్‌క్లేవ్ నుంచి షెడ్యూల్డ్ కమర్షియల్ విమానాల రాకపోకలను నిలిపేస్తున్నట్లు పేర్కొంది. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ఈ నిబంధనకు మినహాయింపు ఉంటుందని తెలిపింది. భారతీయ వాయుసేన, సాయుధ దళాలు, పోలీసు విమానాలు, ప్రభుత్వ అతిథులు రాకపోకలు సాగించే విమానాలు, లీజ్, వీఐపీ ఎయిర్‌క్రాఫ్ట్‌లు ఇక్కడి నుంచి నడుస్తాయని పౌరవిమానయానశాఖ పేర్కొంది. నాన్‌షెడ్యూల్డ్ వాణిజ్య కార్యకలాపాలూ కొనసాగుతాయని తెలిపింది. ఇప్పటి వరకు విశాఖ విమానాశ్రయానికి ఉన్న అంతర్జాతీయ ట్రావెల్‌కోడ్ 'వీటీజెడ్' సోమవారం (ఆగస్టు 17) అర్ధరాత్రి 00:01 గంటల నుంచి అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి బదిలీ అవుతుందని కేంద్రం వెల్లడించింది.

తొలి విమానం దేశీయమే

వాస్తవానికి భోగాపురం ఎయిర్?పోర్ట్? నుంచి సింగపూర్‌కు తొలి విమానం ఇవాళ బయల్దేరుతుందని అనుకున్నారు. కానీ సోమవారం (ఆగస్టు 17)న ఉదయం సర్వీసులు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే భోగాపురం నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, దిల్లీ, ముంబయి, కోల్‌కతా, తిరుపతికి ఇండిగో సంస్థ తొలి రోజు 31 సర్వీసులు నడపడానికి ప్రణాళిక రూపొందించింది. భోగాపురం విమానాశ్రయం నుంచి రాకపోకలపై విమానయాన సంస్థలు ఒక్కొక్కటిగా తమ షెడ్యూళ్లను విడుదల చేస్తున్నాయి. మరోవైపు నేటి అర్ధరాత్రి నుంచి విశాఖ ఎయిర్‌పోర్ట్ సేవలు రద్దు కానుండగా అక్కడి నుంచి సేవలందించే విమానాలన్నీ భోగాపురం నుంచి వెళ్లనున్నాయి.

బయల్దేరే సర్వీసులివే

భోగాపురం నుంచి హైదరాబాద్‌కు సోమవారం(ఆగస్టు 17)న ఉదయం 8.55, 10.40, మధ్యాహ్నం ఒంటిగంట, సాయంత్రం 4.25, రాత్రి 7.20, 8.40, 9.20 గంటలకు బయల్దేరనున్నాయి. దిల్లీకి ఉదయం 8.20, రాత్రి 10.45, బెంగళూరుకు మధ్యాహ్నం 2.55, రాత్రి 9.10, చెన్నైకి మధ్యాహ్నం 12.15, సాయంత్రం 6.35, కోల్‌కతాకు రాత్రి 7.50, ముంబయికి మధ్యాహ్నం 3.05, తిరుపతికి మధ్యాహ్నం 1.50 గంటలకు విమానాలు ప్రారంభమవుతాయని పేర్కొంది.హైదరాబాద్‌కు సోమవారం(ఆగస్టు 17)న ఉదయం 8.55, 10.40, మధ్యాహ్నం ఒంటిగంట, సాయంత్రం 4.25, రాత్రి 7.20, 8.40, 9.20 గంటలకు బయల్దేరనున్నాయి. దిల్లీకి ఉదయం 8.20, రాత్రి 10.45, బెంగళూరుకు మధ్యాహ్నం 2.55, రాత్రి 9.10, చెన్నైకి మధ్యాహ్నం 12.15, సాయంత్రం 6.35, కోల్‌కతాకు రాత్రి 7.50, ముంబయికి మధ్యాహ్నం 3.05, తిరుపతికి మధ్యాహ్నం 1.50 గంటలకు విమానాలు ప్రారంభమవుతాయని పేర్కొంది.హైదరాబాద్‌కు సోమవారం(ఆగస్టు 17)న ఉదయం 8.55, 10.40, మధ్యాహ్నం ఒంటిగంట, సాయంత్రం 4.25, రాత్రి 7.20, 8.40, 9.20 గంటలకు బయల్దేరనున్నాయి. దిల్లీకి ఉదయం 8.20, రాత్రి 10.45, బెంగళూరుకు మధ్యాహ్నం 2.55, రాత్రి 9.10, చెన్నైకి మధ్యాహ్నం 12.15, సాయంత్రం 6.35, కోల్‌కతాకు రాత్రి 7.50,

# భక్తిశ్రద్ధలతో నాగదేవతలకు ప్రత్యేక పూజలు







పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 16:

పులివెందుల పట్టణంలో నాగులచవితి వేడుకలను పురస్కరించుకుని ఆలయాలు,నాగుల పుట్టల వద్ద భక్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.?బ్రాహ్మణపల్లి, పా నపల్లి రోడ్డు షిరిడి సాయిబాబా ఆలయంలో నాగుల కట్ట వద్ద కొంగనపల్లి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం నాగదేవతకు విశేష పూజలు చేపట్టారు.భక్తులు పుట్టల వద్ద నూలు చీరలు ఉంచి, చుట్టూ నూలు దారం చుట్టి ప్రదక్షిణలు చేశారు. నాగదేవతకు చలిమిడి, నువ్వుల పిండిని నైవేద్యంగా సమర్పించి,కొబ్బరికాయలు, కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది.?అలాగే పట్టణంలోని శ్రీ రంగనాథస్వామి ఆలయం, పార్నపల్లె రోడ్డులోని షిరిడీ సాయిబాబా మందిరం,శ్రీ మిట్టమల్లేశ్వరస్వామి ఆలయ ప్రాంగణాల్లోని నాగుల పుట్టల వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో నోములు నోచుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.?ఈ సందర్భంగా మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టారు.సోమవారం నాగపంచమి,గరుడ పంచమి పర్వదినాలు కలిసి రావడంతో నాగదేవతలకు మరింత వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.సోమవారం ఉదయం పుట్టలో పాలు పోసి భక్తులు తమ ఉపవాస దీక్షలను విరమించనున్నారు.

# ఆధ్యాత్మికంగా భాగవత సప్తాహ శ్రవణ యజ్ఞము

**భాగవత సప్తాహంలో పాల్గొన్న తులసి రెడ్డి.**





తొండూరు కదిలించే వార్త ఆగస్టు 16

తొండూరు మండలం, మదూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు 16 వ తేదీ ఆదివారం నుండి 22 వ తేదీ శనివారం వరకు మదూరు గ్రామ ప్రజలు,భక్తాదుల చేత భాగవత సప్తాహ శ్రవణ యజ్ఞము ఏర్పాటు చేయడమైనది. తొలి రోజు ఆదివారం రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. ఈ నేపథ్యంలో ఆధ్యాత్మిక క్షేత్రాలు, భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు,ఆధ్యాత్మికవేత్తలు, భాగవతులతో సమాలోచనలు ఆధునిక మానవునికి ప్రశాంతిని కలిగిస్తాయన్నారు.మన పురాణ ఇతిహాసాలు సమాజానికి నిత్య దిక్సూచికలు. రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం.మహాభారతం ధర్మార్థ కామ మోక్షాలను వివరించే ధర్మశాస్త్రం. భాగవతం ఒక మోక్ష శాస్త్రం. శ్రీమన్నారాయణు ని దశావతారాల వర్ణనా వైభవమే మహాభాగవతం.ప్రహ్లాదుడు, ధృవుడు ముచి కుందుడు, అంబరీషుడు,కుచేలుడు, గజేంద్రుడు తదితర భాగవతోత్తముల గాధల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించే మోక్షశాస్త్రం భాగవతం అన్నారు.భాగవతాన్ని భక్తిశ్రద్ధలతో పఠించినా,ఆలకించినా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి.కలియుగ ఆరంభంలో గంగా నది తీరాన శుక మహర్షి అధ్యక్షతన పరీక్షిత్తు మహారాజు మొట్టమొదటిసారి భాగవత సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహించారని, దీనివల్ల పరీక్షిత్తుకు మోక్ష ప్రాప్తి లభించిందని ప్రతీతి. అటువంటి మంచి కార్యక్రమాన్ని మదూరు గ్రామంలో నిర్వహించడం చాలా అభినందనీయమని తులసి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు తేరా పుల్లారెడ్డి, మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి,భాగవతులు పెద్దరామయ్య,విజయ శంకర్, వెంకట శేషయ్య, విజయ్ గోపాల్, నవమోహన్,కృష్ణారెడ్డి, కొండయ్య,అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, ఐచర్ రమణ,చిన్నకోట్ల నాగరాజు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# శిల్పరామంల్ ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన,








పులివెందుల రూరల్ కదిలించే వార్త ఆగస్టు 16 పులివెందుల లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం పులివెందులకు చెందిన ఎస్ కే డాన్స్ మరియు ఫిలిం అకాడమీ నంది అవార్డు గ్రహీత ఎస్ కే మాస్టర్ మరియు పులివెందుల కే చెందిన నంది అవార్డు గ్రహీత శ్రీ సత్య సాయి కోలాట బృందం మాస్టర్ ఆర్ సువర్ణ గారు మరియు ధర్మవరానికి చెందిన నంది అవార్డు గ్రహీత ఎం కె ఆర్ డాన్స్ అకాడమీ మాస్టర్ ఎం మోహన్ వారి పిల్లల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినాయి. పులివెందుల కు చెందిన ఎస్కే మాస్టర్ మరియు సువర్ణ గారు మరియు ధర్మవరానికి చెందిన మోహన్ వారి విద్యార్థులుచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ప్రాంగణమంతా సందడిగ మారింది. అలాగే ఈరోజు ప్రదర్శించు అంశాలు, రఘుకుల తిలక రారా, గణపతి కోలాటం, మన్మథుడా, హుమ్మ హుమ్మ, గున్న గున్న, పెద్ది, కోలాటం,మొదలగు పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు, ప్రేక్షకులు చిన్నారులను కరతాల ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు, కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం సాంస్కృతిక పరిపాలన అధికారి టి. విశ్వనాథ్ రెడ్డి మరియు పరిపాలన అధికారి బి. సుధాకర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి సుబ్బారావు మరియు ఎం ఇస్మాయిల్, సౌండ్ సిస్టం ఆపరేటర్ కిషోర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పులివెందుల బీసీ హాస్టల్ నం.2లో మెనూ అమలు ఎక్కడ?

**-విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యంపై ఏ ఐ ఎస్ పి ఆగ్రహం పులివెందుల:**

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 16

పులివెందుల పట్టణంలోని బీసీ సంక్షేమ వసతి గృహం నం.2లో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందడం లేదని ఏ ఐ ఎస్ పి కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్ కుమార్ ఆరోపించారు.విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహారం అందించాల్సి ఉన్నప్పటికీ మెనూను సక్రమంగా అమలు చేయడం లేదని ఆయన అన్నారు. అధికారులు హాస్టల్‌ను సందర్శించే సమయంలో మాత్రమే మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారని, మిగిలిన రోజుల్లో నాణ్యతపై నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు విద్యార్థుల నుంచి వస్తున్నాయని తెలిపారు.అధికారులు తనిఖీకి వస్తున్న విషయం ముందుగానే ఎలా తెలుస్తోంది? అధికారులు వచ్చే సమయంలో మాత్రమే మెనూ ఎందుకు అమలవుతోంది? మిగిలిన రోజుల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందకపోతే సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని దినేష్ కుమార్ ప్రశ్నించారు.హాస్టల్‌లో సమస్యలు ఉన్నట్లు విద్యార్థులు చెబుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. వార్డెన్‌కు మరియు సంబంధిత అధికారులకు మధ్య ఏమైనా లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయా? అనే అనుమానం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో కలుగుతోందని అన్నారు. ఈ అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.హాస్టల్‌లో ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, మెనూ అమలు, ఆహార నాణ్యత, వంటశాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. తనిఖీల




సమయంలో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఆహార విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని, సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏ ఐ ఎస్ పి తరపున డిమాండ్ చేస్తున్నట్లు సిదిగే దినేష్ కుమార్ తెలిపారు.

# అంకాలమ్మ తల్లి కరుణించి కాపాడమ్మా

## - ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి



పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఆగస్టు 16

పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి శ్రావణమాస ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృ తాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లో డిగ్రీ ప్రవేశాలు

## -బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో 2026--27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభం



వేంపల్లె ఆగస్టు 16 (కదిలించే వార్త):

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని వేంపల్లె వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషశ్రీ తెలిపారు.స్టడీ సెంటర్‌లో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటీఐ లేదా మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కోర్సులకు వయసు పరిమితి లేదని వెల్లడించారు.

అందుబాటులో ఉన్న కోర్సులు

బీఏ: హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్

బీఏ: పొలిటిక్స్, సోషియాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్

బీఎస్సీ: మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ

బీఎస్సీ: మ్యాథ్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్

బీఎస్సీ: బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ

బీకాం: కంప్యూటర్ అప్లికేషన్స్

ఉద్యోగస్తులు, గృహిణులు, ఉన్నత విద్యను కొనసాగించాలనుకునే విద్యార్థులకు ఓపెన్ యూనివర్సిటీ విద్య మంచి అవకాశమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వేంపల్లె స్టడీ సెంటర్‌ను సంప్రదించి ప్రవేశాలు పొందాలని సూచించారు.ప్రవేశాలకు చివరి తేదీ సెప్టెంబర్ 15, 2026 అని తెలిపారు. నేరుగా అడ్మిషన్ పొందేందుకు యూనివర్సిటీ వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 94945 54324, 94940 81882 నంబర్లలో సంప్రదించాలని, ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# శ్రావణ తొలి శనివారం.. గండి వీరాంజనేయస్వామి ఆలయానికి రూ.17.90 లక్షల ఆదాయం

## -భక్తుల రద్దీ.. దర్శనాలు, ప్రసాదాల విక్రయాలు, విరాళాలతో భారీగా సమకూరిన ఆదాయం



గండి ఆగస్టు 15 (కదిలించే వార్త):

శ్రావణమాసం తొలి శనివారం సందర్భంగా గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి దర్శనం, వివిధ సేవలు, ప్రసాదాల విక్రయాలు, విరాళాలు తదితరాల ద్వారా ఆలయానికి ఒక్కరోజులో మొత్తం రూ.17,90,221 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఆలయ ఆదాయ వివరాల ప్రకారం కేశకండన ద్వారా రూ.84,200, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.1,41,100, వీఐపీ దర్శనం ద్వారా రూ.3,19,700, సింధూరార్చన ద్వారా రూ.3,612, వాహన పూజ ద్వారా రూ.2,700, ఆకుపూజ ద్వారా రూ.63,750 ఆదాయం లభించింది.ప్రసాదాల విక్రయాల్లో లడ్డూ ప్రసాదం ద్వారా అత్యధికంగా రూ.6,54,050, పులిహోర ప్రసాదం ద్వారా రూ.67,390, లడ్డూ కవర్ల ద్వారా రూ.6,420 ఆదాయం సమకూరింది. అన్నదానం విరాళాల రూపంలో రూ.2,87,670 లభించింది.అదేవిధంగా షాపింగ్ కాంప్లెక్స్ పరిధిలోని గదుల ద్వారా రూ.300, తాత్కాలిక దుకాణాల ద్వారా రూ.8,250, తాత్కాలిక హుండీల ద్వారా రూ.1,51,079 ఆదాయం వచ్చినట్లు ఆలయ లెక్కల్లో నమోదైంది.శ్రావణమాసం తొలి శనివారం కావడంతో గండి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. దర్శనాలు, ప్రసాదాల పంపిణీ తదితర అంశాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.శ్రావణ తొలి శనివారం సందర్భంగా గండి వీరాంజనేయస్వామి ఆలయానికి వచ్చిన ఆదాయ వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.

# నీతికి, నిజాయితీకి నిలువుటద్దం కోట్ల విజయభాస్కర్ రెడ్డి

## -కోట్లాది మంది అభిమానులను సంపాదించిన మహానేత.. డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె ఆగస్టు 16 (కదిలించే వార్త):

నీతికి, నిజాయితీకి, నిర్భీతికి, నిరాడంబరతకు స్వర్గీయ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి నిలువుటద్దమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. ఆదివారం వేంపల్లిలో స్వర్గీయ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 106వ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి లాయర్‌గా, క్రీడాకారుడిగా, రాజకీయ నాయకుడిగా, పరిపాలనాదక్షుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. ఆయన వ్యక్తిత్వం హిమాలయాలంత ఉన్నతమైనదని కొనియాడారు. కోట్ల రూపాయలు సంపాదించకపోయినా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న గొప్ప నాయకుడని పేర్కొన్నారు.కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఐదుసార్లు శాసనసభ్యుడిగా, ఆరుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా, రెండుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కోట్ల విజయభాస్కర్‌రెడ్డి అనేక పదవులను అలంకరించారని గుర్తుచేశారు. తాను చేపట్టిన పదవులకే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి ఆయన అని తులసిరెడ్డి అన్నారు.ప్రజా జీవితంలో విలువలు, నిజాయితీ, నిరాడంబరతకు ప్రాధాన్యతనిస్తూ రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసిన కోట్ల విజయభాస్కర్‌రెడ్డి సేవలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో ఎమ్మెల్సీ సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి



కడప కదిలించే వార్త ఆగస్టు 16

కడప నగరంలో జరిగినటువంటి వివాహ వేడుకలకు శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి హాజరై వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. కడప పట్టణం, రాయచోటి రోడ్డు లోని రాజా రాణి మహల్ నందు ఆదివారం సిద్దవటం మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ సయ్యద్ జవహర్ బాషా కుమార్తె వివాహం వైభవంగా జరగగా అతిథుల ఆహ్వానం మేరకు భూమి రెడ్డి ఉమాదేవి వివాహానికి హాజరై నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు మరియు అతిథులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భూమి రెడ్డి ఉమాదేవి



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 16

పులివెందుల పట్టణంలోని శ్రీకర్ పంక్షన్ హాల్ నందు ఆదివారం తొండూరు మండలం అగుడూరు గ్రామానికి చెందిన దామోదర్ రెడ్డి కుమార్తె హారిక రెడ్డి – చంద్ర హర్ష రెడ్డి వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు దామోదర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అతి పవిత్రమైనదని తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందించారు అనంతరం వివాహ వేడుకల్లో పలువురు ఆప్యాయంగా పలకరించగా కొంత సమయం వారితో ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో వివాహ బంధుమిత్రులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లింగాల ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు గడువు పొడిగింపు




లింగాల కదిలించే వార్త ఆగస్టు 16 ప్రభుత్వ ఐటీఐ లింగాలలో 2026--27 విద్యా సంవత్సరానికి మూడో విడత ప్రవేశాల దరఖాస్తు గడువును ఆగస్టు 19, 2026 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ వాసుబాబు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఐటిఐ.ఏపీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసిన వారు ఆగస్టు 19లోపు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఐటీఐలో వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలి. ఆగస్టు 20, 2026న అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండేళ్ల కోర్సుల్లో ఫిట్టర్, సివిల్, ఏడాది కోర్సుల్లో డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్ తదితర కోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. శిక్షణ సమయంలో ఇంప్లాంట్ ట్రైనింగ్, కోర్సు పూర్తయ్యాక ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. వివరాలకు 9948608397, 9100843624, 9703853847 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# సమస్యలు వివరిస్తే సస్పెన్షన్ వేటు వేస్తారా?

### -ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయ సంఘ నేతలపై చర్యలపై తీవ్ర దుమారం

### - ప్రభుత్వ తీరుపై ఉపాధ్యాయ వర్గాల్లో ఆగ్రహావేశాలు

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 16:

న్యాయబద్ధమైన సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినందుకు ఉపాధ్యాయ సంఘాల నాయకులపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేయడం ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. విచారణ చేపట్టకుండా ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.సమస్య ఏమిటి?సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని,దీనిపై పార్లమెంట్‌లో చట్ట సవరణ తీసుకురావాలని ఉపాధ్యాయ సంఘాలు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్నాయి.ఈ సమస్యను కేంద్ర విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు, పార్లమెంట్‌లో సవరణ బిల్లు కోసం వినతిపత్రం ఇచ్చేందుకు ఉపాధ్యాయ సంఘ నేతలు ఢిల్లీ వెళ్లారు.సమస్యల పరిష్కారానికై శాంతియుతంగా వినతిపత్రాలు సమర్పించడానికి వెళ్లిన నాయకులపై విద్యాశాఖ ఉన్నతాధికారులు సస్పెన్షన్ ఆర్డర్లు జారీ చేశారు.డీఏ,ఐఆర్,పీఆర్సీ వంటి న్యాయమైన హక్కుల కోసం శాంతియుత మార్గాల్లో నిరసన తెలపడం రాజ్యాంగబద్ధమైన హక్కని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.కొందరు రాజకీయ లబ్ధి కోసం ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించి ఈ సస్పెన్షన్ ఆర్డర్లు ఇప్పించారని ఆరోపిస్తున్నారు.ప్రాథమిక విచారణ కూడా లేకుండా ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడుతున్నారు. ఉపాధ్యాయులకు మేలు జరుగుతుందనే నమ్మకంతో గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచామని,ప్రస్తుత పరిణామాలు తమను తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉపాధ్యాయులపై జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కేజ్రీవాల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ఆప్ నాయకులు

### -వేంపల్లె లో కేక్ కట్ చేసి సంబరాలు



వేంపల్లె, ఆగస్టు 16 (కదిలించే వార్త):

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ జన్మదిన వేడుకలను వేంపల్లిలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వేంపల్లిలోని పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేజ్రీవాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, కో–కన్వీనర్ దాదాపీర్ తమ కార్యకర్తలతో కలిసి రహమతుల్లా తనయుడు అజాన్‌తో కేక్ కట్ చేయించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యులు పీరుబాషా, మహమ్మద్ గౌస్, అనిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో 19న జిల్లా స్థాయి యోగా పోటీలు

### -రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా స్థాయి నుంచి క్రీడాకారుల ఎంపిక



వేంపల్లె ఆగస్టు 16 (కదిలించే వార్త): వైఎస్సార్ కడప జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన వేంపల్లెలో జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహించనున్నట్లు రాయలసీమ యోగా స్పోర్ట్స్ ఇన్‌చార్జి మనోహర్‌రెడ్డి, జిల్లా సెక్రెటరీ తేజ తెలిపారు. వేంపల్లె వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలబాలికలు, మహిళలు, పురుషులకు వయస్సు విభాగాల వారీగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సబ్‌జూనియర్ విభాగంలో 8--10, 10--12, 12--14 సంవత్సరాలు, జూనియర్ విభాగంలో 14--16, 16--18 సంవత్సరాల క్రీడాకారులకు పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. సీనియర్ విభాగంలో 18--21, 21--25, 25--30, 30--35, 35--45 సంవత్సరాలతో పాటు 45 సంవత్సరాలు పైబడిన వారికి కూడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు రూ.100 ప్రవేశ రుసుము చెల్లించాలని, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను వెంట తీసుకురావాలని సూచించారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ పేర్లను ముందుగా నమోదు చేసుకోవాలని కోరారు.జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి ఎంపికయ్యే క్రీడాకారులు ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని మనోహర్‌రెడ్డి, తేజ తెలిపారు.యోగా క్రీడపై ఆసక్తి ఉన్న చిన్నారులు, యువత, పెద్దలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పోటీల సిలబస్, నియమ నిబంధనలు, ఇతర వివరాల కోసం 9398014919, 9440470064 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# వివిధ కార్యక్రమాలతో ప్రజలతో మమేకమైన ఎంపీ అవినాష్ రెడ్డి





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 16

జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదివారం పులివెందుల పర్యటనలో భాగంగా ప్రజా దర్బార్ మరియు వివాహ వేడుకల కార్యక్రమాలలో భాగంగా ప్రజలతో మమేకమయ్యారు. వివరాలలోకి వెళితే ఆదివారం ఉదయం కార్యాలయం నందు ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజా సమస్యలను వినతుల ద్వారా స్వీకరించి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు వాటిలో భాగంగానే వెలమారిపల్లె గ్రామస్తులు వివిధ సమస్యలను అవినాష్ రెడ్డి తీసుకురాగా పరిష్కరించే ప్రయత్నం చేశారు. అదేవిధంగా పులివెందులలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు తొండూరు మండలం అగుడూరు గ్రామానికి చెందిన పాత్రికేయ మిత్రుడు దామోదర్ రెడ్డి కుమార్తె హారిక రెడ్డి, చంద్ర హర్ష రెడ్డిల వివాహ వేడుకలకు అవినాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలను పలకరిస్తూ వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేతలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముడి గొడ్డలి వేటుకు అన్న బలి!

### -బ్రహ్మంగారిమఠంలో దారుణం: నిద్రిస్తున్న అన్నను తెగనరికిన తమ్ముడు

### -సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్, ఎస్సై శివప్రసాద్

### -నిందితుడు సురేష్ అదుపులోకి.. కేసు నమోదు

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 16

కుటుంబ కలహాలు, మద్యం రక్కసి కలిపి ఓ ఇంట్లో తీరని శోకాన్ని నింపాయి. తోడబుట్టిన బంధాన్ని మరచి, నిద్రపోతున్న సొంత అన్నపైనే తమ్ముడు గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేసి దారుణంగా హతమార్చిన సంఘటన బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో ఆదివారం ఉదయం తీవ్ర కలకలం రేపింది.

**మద్యానికి బానిసై తరచూ గొడవలు**

స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని అన్నదాన సత్రం సమీపంలో నివాసముంటున్న వజ్రాల సుబ్బారాయుడు, హైమావతి దంపతులకు వెంకటసుబ్బయ్య (42), సురేష్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వెంకటసుబ్బయ్య డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య నిర్మల, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే అన్నదమ్ములు ఇద్దరూ మద్యానికి బానిసై తల్లి వద్దనే నివాసముంటున్నారు. కొంతకాలంగా వీరిద్దరి మధ్య కుటుంబ విషయమై తరచూ తీవ్ర స్థాయిలో గొడవలు జరుగుతున్నాయి.

**నిద్రలోనే గొడ్డలితో విరుచుకుపడి..**



ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం పెద్ద కుమారుడు వెంకటసుబ్బయ్య ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో, చిన్న కుమారుడు సురేష్ ఒక్కసారిగా గొడ్డలితో అతడిపైకి విరుచుకుపడ్డాడు. తల, మెడ భాగాలపై తీవ్రంగా నరకడంతో విపరీతమైన రక్తస్రావమై వెంకటసుబ్బయ్య అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఉన్నపళంగా కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో భార్య నిర్మల, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న దృశ్యం స్థానికులను తీవ్రంగా కలచివేసింది.

**రంగంలోకి పోలీసులు**

సమాచారం అందుకున్న వెంటనే మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్, బ్రహ్మంగారిమఠం ఎస్సై శివప్రసాద్ తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రక్తమడుగులో ఉన్న మృతదేహాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటనకు పాల్పడిన నిందితుడు సురేష్‌ను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఈ దారుణంపై కేసు నమోదు చేసి, హత్యకు గల పూర్తి కారణాలపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ శివశంకర్ తెలిపారు.

## కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలను గుర్తించాలి



కడప ఆగస్టు 16 కదిలించే వార్త

రెండు దశాబ్దాలుగా అధికారంలో లేకపోయినా తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన నిజమైన కార్యకర్తలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించడం ఎంతవరకు సమంజసమని పార్టీ వర్గాల్లో ప్రశ్నలు వినిపిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు కొండ సుబ్బయ్య అన్నారు. ఆదివారం మీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు, ఒత్తిళ్లు ఎదురైనా పార్టీ కోసం నిలిచిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పించాలని పలువురు కోరుతున్నారు.గతంలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినవారు, రాజకీయ అనుభవం లేనివారు కొందరు నాయకుల చుట్టూ చేరి ప్రాధాన్యత పొందుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. పార్టీని బలోపేతం చేయాలంటే కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించి, వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నారు.

## 2018 గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలపై సీబీఐ విచారణ చేయాలి



కడప, ఆగస్టు 16: కదిలించే వార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి, నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ సమన్వయకర్త బండి జకరయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు పూర్తయినా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. యువతకు సబ్సిడీ రుణాలు అందించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని చెప్పి, గత రెండేళ్లుగా సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ నిర్వహించిన 2018 గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష, ఇంటర్వ్యూ ఫలితాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

## తాత గారు బోనం అడుగు జాడలలో మనుమరాలు సహస్ర




కదిలించే వార్త :- రణస్థలం ఆగస్టు - 16,కళా రంగంలో రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత బోనం గురుమూర్తి మనుమరాలు మీగడ సహస్ర తాత గారి అడుగుజాడలలో అంచలంచలుగా ఎదుగుతూ కళామతల్లి బిడ్డగా జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టరు శ్రీ స్విప్నల్ దినకర్ పుండ్కర్ వారి ప్రశంసలు అందుకోవడం స్థానికంగా పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పలు విధ్యా సంస్థల అధినేతలు ఆ చిన్నారి సహస్ర కు అభినందించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాకేంద్రంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నాలుగు వ తరగతి చదువుచున్న చిన్నారి సహస్ర నాయకురాలు నాగమ్మా ఝాన్సీ లక్ష్మీభాయి వంటి ఏకపాత్రాభినయాలు కడు రమ్యంగా ప్రదర్శించి జిల్లాస్థాయిలో అవార్డులు అందుకున్నారు, చిరుప్రాయం నుండి తాతగారి సహకారంతో విద్యపట్ల ఆసక్తి చూపుతూ విద్యతో పాటు కళా రంగంలో అనేక వేదికలపై తన కళా ప్రతిభను ప్రదర్శిస్తూ ఎంతోమంది రాష్ట్ర స్థాయి కళాకారుల చేతుల మీదుగా ప్రశంసలు అందుకోవడం పై స్థానికంగా పలువురు కళాకారులు అభినందనలు తెలుపుతూ హర్షధ్వనులు కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా సహస్ర తాతగారు రాష్ట్ర స్థాయి కళాకారులు బోనం గురుమూర్తి గారు ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారాంరాజు ఏక పాత్రను ప్రదర్శించి కలెక్టర్ గారి చేతుల మీదుగా అవార్డు అందుకుని అభినందనలు పొందారు. ఈ సందర్భంగా బోనం మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఇటువంటి వేదికలపై ఎంతోమంది ప్రజాప్రతినిధులు అధికారుల అభిమానాన్ని అందుకోవటం సన్మానం పొందటం ఎన్నో జన్మల పుణ్యఫలం అంటూ మా జన్మ సార్ధకమంటూ వేదికపైన ఉన్న పెద్దలకు ప్రాక్షకులకు నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు

## న్యూఢిల్లీలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

న్యూఢిల్లీ, కదిలించే వార్త, ఆగస్టు 15 :న్యూఢిల్లీలోని న్యూ ఎంపీ ఫ్లాట్స్ ఆవరణలో నిర్వహించిన జెండా వందనం కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించడం జరిగింది.దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహ నీయు లను ఈ సందర్భంగా స్మరించు కుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాను అన్నారు.

జై హింద్!

జై భారత్!



# ప్రజా సమస్యల పరిష్కారానికై... కలసికట్టుగా పనిచేద్దాం.

### -కమిషనర్ ఎం.జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 16 ఆగస్టు

తిరుపతిలోప్రజా సమస్యల పరిష్కారం, నగర అభివృద్ధికి అన్ని విభాగాల అధికారులు కలసికట్టుగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులకు సూచించారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన జయకృష్ణ ఆదివారం మధ్యాహ్నం అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజల నుండి వచ్చే అన్ని వినతులకు సరైన పరిష్కారం చూపేందుకు ప్రతి అధికారి పనిచేయాలని తెలిపారు. ప్రతి విభాగంలోని అధికారులు మీ విభాగంలో ఉన్న పనులకు కాలపరిమితి పెట్టుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ప్రతి సమస్య పరిష్కారం అర్జీదారుడు సంతృప్తి పడేలా ఉండాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి తాను నిజాయితీగా చేసిన పనిని గర్వంగా కుటుంబసభ్యులకు, స్నేహితులకు చెప్పుకునేలా విధులు నిర్వహించాలని తెలిపారు. అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని తెలిపారు.నగరంలో అభివృద్ధి పనులకు నిధులు సమకూరేలా అన్ని రకాల పన్నులు సకాలంలో వసూలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, ఈ.ఈ.రవి, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డిసిపీ దేవి




కుమారి, ఏసీపీలు పార్వతిప్రియ, మూర్తి, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్, ఈ డిటి సుధాకర్ నాయక్, డి.ఈ లు, శానిటరీ సూపర్ వైజర్లు, మెప్మా అధికారులు, సూపరింటెండెంట్లు, తదితరులు ఉన్నారు.

# పేద విద్యార్థినికి చేయూత

### -10వేలు ఆర్థిక సహాయాన్నందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

### -కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థిని తల్లిదండ్రులు

చిత్తూరు కదిలించే వార్త 16 ఆగస్టు చిత్తూరులో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేద విద్యార్థినికి చేయూతనందించారు. పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. చిత్తూరు నగర పరిధిలోని 25వ డివిజన్ కుక్కల పల్లిలో నివాసముండే వడ్డెర సామాజిక వర్గానికి చెందిన గోవిందరాజుల కుమార్తె చిత్తూరు సమీపంలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ రెండవ సంవత్సరం విద్యనభ్యసిస్తోంది. అయితే వీరిది నిరుపేద కుటుంబం. బతుకు బండి బారంగా మారిన గోవిందరాజులుకు తన కుమార్తెను చదివించడం కష్టతరంగా మారింది. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు విషయాన్ని, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావుకు చేరవేసారు. స్పందించిన ఎంపి దగ్గుమళ్ళ,.. నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. పేదవిద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన ఆ కుటుంబానికి భరోసానిచ్చరు. తమకు బాసటగా నిలిచిన చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు గోవిందరాజుల కుటుంబం కృతజ్ఞతలు తెలియజేసింది.



# మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి వేడుకలు బిజెపి నాయకులు గోపీనాథ్ రెడ్డి

తిరుపతి కదిలించే వార్త 16 ఆగస్టు

తిరుపతిలోమాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని తిరుపతిలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక తపాలా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, అటల్ బిహారీ వాజ్‌పేయి భారత రాజకీయాల్లో విలువలకు, ఆదర్శాలకు ప్రతీకగా నిలిచిన మహానేత అని కొనియాడారు. దేశ అభివృద్ధి, సుస్థిర పరిపాలన, జాతీయ సమైక్యత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రధానిగా ఆయన హయాంలో స్వర్ణ చతుర్భుజ రహదారి ప్రాజెక్టు, పోఖ్రాన్ అణు పరీక్షలు, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని దేశ ప్రగతికి బాటలు వేశారని పేర్కొన్నారు. రాజకీయాల్లో విభిన్న అభిప్రాయాలు ఉన్నప్పటికీ అందరి గౌరవాన్ని పొందిన అరుదైన నాయకుడు వాజ్‌పేయి అని అన్నారు.వాజ్‌పేయి ఆశయాలు, దేశభక్తి, ప్రజాసేవా స్ఫూర్తిని ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్, బిజెపి నార్త్ మండల అధ్యక్షులు లోక ప్రభాకర్ నాయుడు, సెంట్రల్ మండల ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి అలిపిరి మాజీ మండల అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, తిరుపతి కొత్త వీధి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ బోర్డ్ సభ్యులు



పాటిబండ మురళి, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు విగ్రహాల కళ్యాణి, బిజెపి యువమోర్చా నాయకులు డిఎంకె గణేష్ రాయల్, మిట్టపల్లి బ్రహ్మానంద రెడ్డి, వాసు, వెంకటరత్నం, బిజెపి సీనియర్ నాయకులు పెరియార్ స్వామి రామ్ కుమార్, పొన్నాల జేజిరెడ్డి, బిజెపి 84 బూత్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మంత్రి సత్యకుమార్‌కు వినతిపత్రం.. స్పందన కోసం ఆప్టికల్ అసోసియేషన్ ఎదురుచూపు



కదిలించే వార్త ధర్మవరం ఆగస్టు 16 ధర్మవరంలో Lenskart ప్రారంభానికి పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారని మరియు లెన్స్ కాట్ ప్రారంభం అయితే మా చిన్న ఆప్టికల్ వ్యాపారాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆప్టికల్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్, శ్రీకాంత్ రెడ్డి, తెలిపారు దీనివల్ల మా ఆదాయాలు తగ్గి, మా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని కాబట్టి మా పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిగణనలోకి తీసుకుని, సంబంధిత మంత్రి సత్య కుమార్ మరియు సంబంధిత అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి, Lenskart ప్రారంభ ఏర్పాటును నిలిపివేయడానికి/ తగిన చర్యలు తీసుకోవడానికి సహకరించాలని మరియు మా జీవనోపాధిని, మా కుటుంబాల భవిష్యత్తును కాపాడేందుకు మంత్రి సత్య కుమార్ ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆప్టికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# కమల్ అమృత్ వాణి-229



సదాచారః పరో ధర్మః సదాచారః పరం ధనమ్।
ఆచారవాన్ నరః లోకే సర్వమానం ప్రపద్యతే॥తాత్పర్యం.

సదాచారం మనిషి జీవితంలో అతి గొప్ప సంపద.మంచి నడవడికే వ్యక్తి సంస్కారాన్ని తెలియజేస్తుంది.జ్ఞానం, ధనం ఉన్నా మంచి ప్రవర్తన లేకపోతే వాటికి విలువ ఉండదు.

సదాచారవంతుడు తన ప్రవర్తనతో ఇతరుల విశ్వాసాన్ని పొందుతాడు.అతని మాటల్లో మాధుర్యం, ప్రవర్తనలో వినయం కనిపిస్తాయి.మంచి నడవడిక కుటుంబాన్నీ, సమాజాన్నీ బలపరుస్తుంది.బాహ్య సౌందర్యం కంటే శీలసౌందర్యమే శాశ్వతమైనది.సదాచారమే మనిషికి గౌరవం, ప్రతిష్ఠలను అందిస్తుంది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టండి

## అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ,ఎస్టీ మంత్రులు,ఎమ్మెల్యేలు నోరు విప్పాలి

## ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 16 :

ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకేహరి పేర్కొన్నారు.ఆదివారం నగరంలోని దామోదరం సంజీవయ్య భవన్ లో వివిధ కుల సంఘాల నాయకులతో కలసి విలేకరులతో సాకే హరి మాట్లాడారు.ఎస్సీ,ఎస్టీలను అభివృద్ధి,చైతన్య పరచడానికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని రాజ్యాంగంలోని పొందుపరిచారన్నారు. పాలక ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీలను అణగదొక్కాలనే దురుద్దేశంతోనే సంక్షేమ పథకాలను రద్దు చేయడం దుర్మార్గమన్నారు.దళిత,గిరిజనులు సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాల్లో ముందుకు రావాలంటే సంక్షేమ పథకాలు తప్పనిసరి అన్నారు.వైకాపా ప్రభుత్వంలో రద్దు చేయబడిన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలను తిరిగి ప్రవేశపెడతామని ఎన్నికల ముందు మాటిచ్చారన్నారు.కూటమి ప్రభుత్వ మూడేళ్ల పాలన కావస్తున్నప్పటికీ నేటికీ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టకపోగా ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించకపోవడం పూర్తిగా మోసం అన్నారు.రద్దు చేసిన 26 సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టే విధంగా నిధులు కేటాయించాలని నేటి నుంచి జరుగు అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ,ఎస్టీ మంత్రులు,ఎమ్మెల్యే మాట్లాడాలని కోరారు.భూమి కొనుగోలు పథకం,అంబేద్కర్ ఓవర్సీస్ విద్య నిధి,బెస్ట్ అవైలబుల్ స్కీమ్,చీూఖీణజ,చీూఖఖీణజ పథకాలు భూ అభివృద్ధి,స్టడీ సర్కిల్స్,బుక్ బ్యాంక్ రుణాలు, కులాంతర వివాహాల ప్రోత్సాహాలు, సంక్షేమ హాస్టల్ కుదింపు లాంటివి అవకాశాలు లేకపోవడం వల్ల ఇప్పటికే చాలా నష్టపోయామన్నారు.మాల,మాదిగ,రెల్లి కార్పొరేషన్లు చైర్మన్ లతో ఏమాత్రం ప్రయోజనం లేదని వారు ఖాళీ కుర్చీలకు పరిమితమయ్యారని వాపోయారు.సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి నిధులు విడుదల చేయకపోతే ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్లు చైర్మన్ లను జిల్లాలో అడుగుపెట్టనీయమన్నారు.సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు, ఎరుకుల సంక్షేమ సంఘం కావేటి ఉమామహేశ్వరి,భారతి, అంబేద్కర్ యువసేన దేవేంద్ర,రవి జే,ఏ,సీ నాయకులు నాగరాజు,ఆదాం, నాగన్న,రమణ,ఓబులేసు పాల్గొన్నారు.

# నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, కదిలించే వార్త, ఆగస్టు 16 : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన కట్టా రాజు ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీనివాస కళ్యాణమంటపంలో జరిగిన వారి కుమారుడు జయంత్ వెడ్స్ మేఘనల వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ నాయకులు..

# ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల నిధులు తక్షణమే విడుదల చేయాలి

## రాబోయే శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

## మాదిగ శాసనసభ్యులకు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పిలుపు

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 16 :

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తక్షణమే ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ కార్పొరేషన్లకు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు డిమాండ్ చేశారు. అనంతపురంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో తీవ్ర నిరుద్యోగంతో ఇబ్బంది పడుతున్న నిరుపేద యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఇందుకోసం షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక నిధులను వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వ పెద్దలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. త్వరలో జరగనున్న శాసనసభ సమావేశాల్లో ఈ నిధుల సాధన కోసం మాదిగ వర్గానికి చెందిన శాసనసభ్యులు అందరూ ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని స్పష్టం చేశారు. యువత భవిష్యత్తుకు ఈ నిధులు ఎంతో కీలకమని, వీటి మంజూరులో జాప్యం జరిగితే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, ముఖ్య నాయకులు చెలిమప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# 6,000 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు ---

# 'అనంతపురం మిషన్ క్లీన్' 2వ విడత ఘన విజయం

## హెచ్ఎల్సీ కాలనీ కాలువలో పౌరులు--అధికారుల సమిష్టి కృషికి అద్భుత ఫలితం










అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, ఆగస్టు 16 :

అనంతపురం:లి పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రజల భాగస్వామ్యంతో నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన లి'ప్రాజెక్ట్ అనంతపురం మిషన్ క్లీన్ (ూవీజ)' 2వ విడతలి హెచ్ఎల్సీ కాలనీ కాలువ వద్ద అత్యంత ప్రభావవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో లి6,000 కిలోలకు పైగా ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు.లిడిస్కవర్ అనంతపురం, రోటరీ క్లబ్ అనంతపురం, ఆర్యన్ స్కూల్, అనంతపురం యూత్ ఫోరం, ఎస్ఆర్ డిఫెన్స్ అకాడమీలి సంయుక్త ఆధ్వర్యంలో, లిడిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకులు ఏ.జీ. అనిల్ కుమార్లి నాయకత్వంలో ఈ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు.ఇప్పటికే నిర్వహించిన తొలి క్లీనింగ్ డ్రైవ్లో సుమారు లి5,000 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలనులి తొలగించిన నిర్వాహకులు, అదే స్ఫూర్తితో రెండో విడతలో మరింత పెద్ద స్థాయిలో కార్యక్రమాన్ని చేపట్టారు. రెండో ప్రయత్నంలో లి6,000 కిలోలకు పైగా ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడంలి ద్వారా ఈ ఉద్యమం మరింత బలమైన ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటున్నట్లు స్పష్టమైంది.ఈ కార్యక్రమానికి లిమున్సిపల్ కమిషనర్ మరియు ఆయన బృందం స్వయంగా హాజరై, పారిశుద్ధ్య కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడంలి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అధికారుల బృందం ప్రజలతో కలిసి కాలువలోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడంలో భాగస్వామ్యం కావడం ద్వారా లిపౌరులు--ప్రభుత్వ యంత్రాంగం కలిసి పనిచేస్తే ఎంతటి మార్పునైనా తీసుకురాగలమనే బలమైన సందేశాన్నిలి ఇచ్చింది.ఈ కార్యక్రమంలో లి12 సంవత్సరాల చిన్నారుల నుంచి 70 సంవత్సరాల వయస్సు గల సీనియర్ పౌరుల వరకు 140 మందికి పైగా ప్రజలులి ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు, యువత, మహిళలు, సీనియర్ సిటిజన్లు, స్వచ్ఛంద కార్యకర్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు ఒకే లక్ష్యంతో చేతులు కలిపారు.ఏ.జీ. అనిల్ కుమార్లి నాయకత్వంలో కొనసాగుతున్న 'అనంతపురం మిషన్ క్లీన్' ఉద్దేశం కేవలం అప్పుడప్పుడు శుభ్రపరిచే కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమే కాదని నిర్వాహకులు తెలిపారు. లిప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, యువత మరియు ప్రభుత్వ అధికారులు కలిసి నగరంలోని పర్యావరణ, పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపే ప్రజా ఉద్యమాన్ని నిర్మించడమే లక్ష్యమనిలి పేర్కొన్నారు.ప్రజల భాగస్వామ్యం, అధికారుల చురుకైన సహకారం కలిస్తే మార్పు ఎంత వేగంగా సాధ్యమవుతుందో ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. తొలి రెండు విడతల్లో కలిపి లి11,000 కిలోలకు పైగా ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడంలి అనంతపురం మిషన్ క్లీన్ ఉద్యమానికి లభించిన విశేష ప్రజా మద్దతుకు నిదర్శనంగా నిలిచింది.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క పౌరుడికి, విద్యార్థులకు, వాలంటీర్లకు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి మరియు భాగస్వామ్య సంస్థలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు."ప్రజలు-- అధికారులు కలిసి అడుగేస్తే... అనంతపురాన్ని పరిశుభ్రమైన, పచ్చని నగరంగా మార్చడం అసాధ్యం కాదు."




# గణపతి, ఆంజనేయస్వామి, మారెమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని









కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, ఆగస్టు 16 : అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం యనకల్లు గ్రామంలో జరుగుతున్న గణపతి, శ్రీ ఆంజనేయ స్వామి, మారెమ్మ, నాగసహిత బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ నాయకులు, పెరవలి పారా విశ్వనాథ్ కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలుకగా అనంతరం ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకుని ఆంజనేయుడికి, గణపతి, మారెమ్మలకు, ధ్వజస్థంభం, కళషాలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు..గ్రామస్థులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి, నాయకులకు సన్మానం చేయడం జరిగింది.







# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**- : ఆగస్టు 17వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ**

**- : సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..**

**- : రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి**

**- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 16 :- మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

**ఆగస్టు 17వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :**

– ఆగస్టు 17వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని



తెలిపారు. సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు.– ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

## పి.జి.ఆర్.ఎస్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 16 :

– ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ.ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్కులు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని సూచించారు.– క్యూ.ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ https://pgrs.ap.gov.in/Home/QRGrievance Feedback కు చేరుతుందని అన్నారు. – అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.– ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కోరారు.




# సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకలు






అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 16 :-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్దార్ గౌతు లచ్చన్న గారి 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రంపేట బైపాస్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈడీ బీసీ



కార్పొరేషన్ అధికారి శ్రీ సుబ్రమణ్యం గారు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, కుల సంఘాల నాయకులు పాల్గొని సర్దార్ గౌతు లచ్చన్న గారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి శ్రీమతి ఖుష్బూ కొఠారి మాట్లాడుతూ, సర్దార్ గౌతు లచ్చన్న గారి ఆశయాలు, సామాజిక సేవా స్ఫూర్తిని నేటి యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.



## ఘనంగా 'సర్దార్' గౌతు లచ్చన్న జయంతి..



అన్నమయ్య జిల్లా - మదనపల్లి, క్రైమ్, కదిలించే వార్త, ఆగస్టు 16 :

అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాలతో, ఆదివారం మదనపల్లెలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు జరిగాయి.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం. వెంకటాద్రి,. లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి జాతీయ ఉద్యమాల్లో వారి వీరోచిత పోరాటాన్ని గుర్తుచేశారు.

ప్రజాసేవకు, నిజాయితీకి మారుపేరైన లచ్చన్న గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అదనపు ఎస్పీ గారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీ డి. ఏడుకొండల రెడ్డి, ఆర్ఐ యు. రంగనాథ్ బాబు, ఆర్ఎస్ఐలు, శ్రీనివాస్, రవి, సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# శ్రీ సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకలు

**పాల్గొన్న ఆర్డీఓ సువర్ణ**




పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,ఆగస్టు,16:

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శ్రీ సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్డీఓ సువర్ణ మట్లాడుతు... నేటి యువత, విద్యార్థులు గౌతు లచ్చన్న గారి జీవితాన్ని, ఆదర్శాలను మార్గదర్శకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.లచ్చన్న గారి జీవన విధానం మరియు సిద్ధాంతాలను ప్రజలు, విద్యార్థుల్లోకి మరింతగా తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి,గిరిజన సంక్షేమ అధికారి మోహన్




రామ్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మెంబర్ వెంగమేష్ చౌదరి, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు మెంబర్ లక్ష్మీనారాయణ, హజ్ కమిటీ డైరెక్టర్లు, లచ్చన్న గారు రైతు ఉద్యమ నాయకుడిగా, ప్రగతిశీల రాజకీయ వేత్తగా దేశానికి, రాష్ట్రానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.



## గంటకు 320 కి.మీ. వేగంతో నీటి అడుగున భారత్ తొలి బుల్లెట్ రైలు.. ఎప్పుడంటే..!

దీబశ్రీశ్రీవ ఎత్ఖుఱఅ: భారతదేశంలో తొలిసారిగా ట్రాక్ నిర్మాణంలో జపనీస్ జె-స్లాబ్ బ్యాలస్ట్‌లెస్ ట్రాక్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ఇది బ్యాలస్ట్ లేని కాంక్రీట్ స్లాబ్‌లపై ఆధారపడి ఉంటుంది. అలాగే అధిక వేగంతో రైలు స్థిరత్వాన్ని అందిస్తుంది. సబర్మతి, సూరత్, థానేలలో మూడు ఆధునిక రోలింగ్ స్టాక్ డిపోలను నిర్మిస్తున్నారు. ముంబై, అహ్మదాబాద్‌ల మధ్య నడవనున్న భారతదేశపు మొట్టమొదటి బుల్లెట్ రైలు కోసం దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ (హీూఝ=) కారిడార్ గంటకు 320 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. బుల్లెట్ రైలు ట్రాక్ నిర్మాణం జరుగుతోంది. మొదటి బుల్లెట్ రైలు ఒక సంవత్సరంలో అంటే 2027 ఆగస్టు 15 నాటికి నడవడం ప్రారంభించవచ్చు. మొదటి దశలో గుజరాత్‌లోని సూరత్, బిలిమోరా మధ్య 50 కిలోమీటర్ల మార్గంలో ట్రయల్స్ నిర్వహిస్తారు. మొత్తం ముంబై-అహ్మదాబాద్ కారిడార్‌ను 2029 నాటికి కార్యరూపంలోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.బుల్లెట్ రైలు ప్రాజెక్టులో అత్యంత ఉత్తేజకరమైన, సవాలుతో కూడిన భాగం ముంబై సమీపంలో నిర్మిస్తున్న సముద్రగర్భ రైలు సొరంగం. సుమారు 7 కిలోమీటర్ల పొడవున్న ఈ సొరంగాన్ని సముద్ర మట్టానికి 32 మీటర్ల దిగువన నిర్మిస్తున్నారు. నీరు లీక్ అవ్వకుండా నిరోధించడానికి ఒక ప్రత్యేక జలనిరోధక పొరను అమర్చారు. అత్యాధునిక టన్నెల్ బోరింగ్ మెషిన్ (ఎదీవీ) మరియు చీూవీ సాంకేతికతను ఉపయోగించి తవ్వకం పనులు జరుగుతున్నాయి. ప్రతి నెలా 300 నుండి 400 మీటర్ల మేర తవ్వకం జరుగుతోంది.ఇది కూడా చదవండి: ఎఎవత్ఖుఝఎ ఔఫవతీ ాబజూజూశ్రీఎ: హైదరాబాద్ వాసులకు బిగ్ అలర్ట్.. సోమవారం ఈ ప్రాంతాల్లో నీటి సరఫరా బంద్‌వుడ్ విండోస్ వర్సెస్ యూపీవీసీ విండోస్.. మీ ఇంటికి ఏది బెస్ట్..!జపనీస్ షింకన్సెన్ సాంకేతికత ఆధారంగా, ఈ బుల్లెట్ రైలు రూపకల్పన వేగం గంటకు 350 కి.మీ. ఉండగా, 320 కి.మీ. వేగంతో దూసుకెళ్లాల సెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 508 కి.మీ.ల ఈ మార్గంలో మొత్తం 12 స్టేషన్లను నిర్మిస్తున్నారు. మహారాష్ట్రలో, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ (దీఖజ), థానే, విరార్, బోయిసార్‌లలో బుల్లెట్ రైలు స్టేషన్లు ఉంటాయి. గుజరాత్‌లో వాపి, బిలిమోరా, సూరత్, భరూచ్, వడోదర, ఆనంద్, అహ్మదాబాద్, సబర్మతిలలో స్టేషన్లు ఉంటాయి.బీకేసీ స్టేషన్‌లో ఆరు ప్లాట్‌ఫారాలు, 30 అంతస్తుల భవనం:ముంబైలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ (దీఖజ) స్టేషన్ ఈ నెట్‌వర్క్‌కు ప్రధాన టెర్మినల్‌గా ఉంటుంది. దీనిని రూ.3,680 కోట్ల (సుమారు వి3.6 బిలియన్లు) వ్యయంతో అభివృద్ధి చేస్తున్నారు. ఇక్కడ ఆరు ప్లాట్‌ఫారమ్‌లను నిర్మిస్తున్నారు. ఇవి సమీపంలోని మెట్రో లైన్‌కు నేరుగా అనుసంధానిస్తారు. భవిష్యత్తులో 30 అంతస్తుల భవనాన్ని నిర్మించేందుకు వీలుగా ఈ స్టేషన్‌ను పటిష్టంగా రూపొందించారు. ప్రస్తుతం, 98% తవ్వకం పనులు పూర్తయ్యాయి.ఇది కూడా చదవండి: ఎత్ఖుటటఱఎ ాఱస్త్రష్ట్రం: ట్రాఫిక్ లైట్లలో ఎరుపు, పసుపు, ఆకుపచ్చ రంగులనే ఎందుకు ఉపయోగిస్తారు? దీని వెనుక శాస్త్రీయ కారణాలు ఇవే!రూ.1.08 లక్షల కోట్ల బడ్జెట్‌ముంబై-అహ్మదాబాద్ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ.1,08,000 కోట్లు. జపాన్ రూ.88,000 కోట్ల రాయితీ రుణాన్ని అందిస్తోంది. భారత ప్రభుత్వం రూ.10,000 కోట్లు, మహారాష్ట్ర, గుజరాత్ ప్రభుత్వాలు చెరో రూ.5,000 కోట్లు అందిస్తున్నాయి.భారతదేశంలో తొలిసారిగా ట్రాక్ నిర్మాణంలో జపనీస్ జె-స్లాబ్ బ్యాలస్ట్‌లెస్ ట్రాక్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ఇది బ్యాలస్ట్ లేని కాంక్రీట్ స్లాబ్‌లపై ఆధారపడి ఉంటుంది. అలాగే అధిక వేగంతో రైలు స్థిరత్వాన్ని అందిస్తుంది.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి..

అన్నమయ్య జిల్లా మదనపల్లె, క్రైమ్, కదిలించే వార్త, ఆగస్టు 16 :

అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ నమ్మి ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు ఎట్టిపరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పవద్దని పోలీసు అధికారులు ప్రజలకు సూచించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. ఆదేశాల మేరకు, ఆదివారం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు విస్తృతంగా పర్యటించి సైబర్ నేరాలు, ప్రజా భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్ట్, ఆన్‌లైన్ బెట్టింగ్, ట్రేడింగ్, ఏటీఎం మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. రద్దీ ప్రాంతాల్లో మహిళలు చైన్ స్నాచింగ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోక్సో చట్టం, రహదారి






భద్రత నిబంధనలను తప్పక పాటించాలన్నారు. అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు తక్షణ సహాయం కోసం వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 'డయల్ 112' ను సంప్రదించాలని స్పష్టం చేశారు.


# ఈ సింపుల్ టెస్టులతో మీ కిడ్నీల ఆరోగ్యం గుట్టు రట్టు.. అసలు స్కాన్ ఎప్పుడు తీయించాలో తెలుసా..?

కిడ్నీల ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి రక్త, మూత్ర పరీక్షలు కీలకం. ఇవి కిడ్నీ పనితీరును వెల్లడిస్తాయి. అయితే, రాళ్ళు, కణితులు, అడ్డంకులు వంటి నిర్మాణ సమస్యల నిర్ధారణకు అల్ట్రాసౌండ్ లేదా సిటి స్కాన్ వంటి ఇమేజింగ్ అవసరం. ఈ రెండు రకాల పరీక్షల ద్వారా ముందస్తుగా సమస్యలను గుర్తించి, దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధిని నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సింపుల్ టెస్టులతో మీ కిడ్నీల ఆరోగ్యం గుట్టు రట్టు.. అసలు స్కాన్ ఎప్పుడు తీయించాలో తెలుసా..?మూత్రపిండాల ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి సాధారణ రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు సరిపోతాయా? అల్ట్రాసౌండ్ లేదా సిటి స్కాన్ వంటి ఇమేజింగ్‌లు ఎప్పుడు అవసరం? ఈ సందేహంపై వైద్య నిపుణులు కీలక విషయాలను వెల్లడించారు. కిడ్నీ పనితీరు అంచనా వేయడానికి రక్త పరీక్షలు, కిడ్నీ నిర్మాణ సమస్యలు తెలుసుకోవడానికి ఇమేజింగ్ అవసరమని వారు స్పష్టం చేశారు.సాధారణ పరీక్షల ప్రాముఖ్యతముంబై సెంట్రల్‌లోని వోకార్డ్ హాస్పిటల్స్‌లో కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నిఖిల్ భాసిన్ ప్రకారం.. మూత్రపిండాల ఆరోగ్యాన్ని సమర్థవంతంగా అంచనా వేయడానికి సాధారణ రక్త, మూత్ర పరీక్షలు మొదటి, అతి ముఖ్యమైన దశ.రక్త పరీక్షలు: సీరం క్రియేటినిన్ స్థాయి, కిడ్నీలు రక్తం నుండి వ్యర్థాలను ఎంత బాగా ఫిల్టర్ చేస్తున్నాయో తెలిపే కీలక సూచికలు.మూత్ర పరీక్షలు: మూత్రంలో ప్రోటీన్ లేదా రక్తం ఉందో లేదో గుర్తించడంలో సహాయపడతాయి. ఇవి తరచుగా మూత్రపిండాల వ్యాధికి ప్రారంభ సంకేతాలుగా ఉంటాయి.ఇమేజింగ్ ఎప్పుడు అవసరం?రక్తం, మూత్ర పరీక్షలు మూత్రపిండాల పనితీరు బలహీనంగా ఉందని సూచిస్తాయి. కానీ దానికి కారణం ఏమిటో చెప్పలేవని థానేలోని %ఖ×మీా% హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజీ డాక్టర్ మహేష్ ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంలోనే అల్ట్రాసౌండ్ లేదా స్కాన్‌లు వంటి ఇమేజింగ్ పద్ధతులు ఉపయోగ పడతాయి. నిర్మాణ సమస్యలు: ఈ స్కాన్‌లు మూత్రపిండాల లోపలి నిర్మా ణాన్ని పరిశీలించి, రాళ్ళు, తిత్తులు, కణితులు,



అడ్డంకులు లేదా పుట్టుకతో వచ్చే అసాధారణతలు వంటి నిర్మాణాత్మక కారణాలను గుర్తించడంలో సహాయపడతాయని మహేశ్ అన్నారు.మొదటి అడుగు కాదుఇమేజింగ్ ఎల్లప్పుడూ మొదటి అడుగు కాదని డాక్టర్ భాసిన్ అన్నారు. ఎందుకంటే పనితీరు తగ్గినప్పటికీ, ఈ స్కాన్‌లు కేవలం నిర్మాణాన్ని మాత్రమే చూపిస్తాయి కాబట్టి, కొన్నిసార్లు ఇమేజింగ్ సాధారణంగా కనిపించవచ్చు.రెండు పరీక్షల పాత్రడాక్టర్ భాసిన్ %-% డాక్టర్ మహేష్ ఇద్దరూ కిడ్నీ మూల్యాంకనంలో రెండు పరీక్షల ప్రత్యేక పాత్రను స్పష్టం చేశారు:రక్త పరీక్షలు: మూత్రపిండాలు ఎంత బాగా పనిచేస్తున్నాయో అంచనా వేస్తాయి.ఇమేజింగ్: మూత్రపిం డాలు ఎందుకు సరిగ్గా పనిచేయడంలేదనే విష యాలను తెలుసుకోవడానికి సహాయపడుతుంది .ఎవరికి స్కా నింగ్ సూచించాలి? మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు లేదా కుటుంబ చరిత్ర ఉన్నవారు తప్పనిసరిగా క్రమం తప్పకుండా రక్తం, మూత్ర పరీక్షలు చేయించుకోవాలి. అయితే పార్శ్వ నొప్పి, వాపు లేదా మూత్రంలో రక్తం వంటి నిర్దిష్ట లక్షణాలు ఉన్నప్పుడు లేదా రక్తం, మూత్ర పరీక్షల్లో అసాధారణత కనిపించినప్పుడు మాత్రమే ఇమేజింగ్ అవసరం ఉంటుందని డాక్టర్ మహేష్ తెలిపారు. ఈ సాధారణ పరీక్షల ద్వారా ముందస్తుగా గుర్తించడం వలన దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధిని నివారించడంలో, భవిష్యత్తులో డయాలసిస్ అవస రాన్ని నివారించడంలో చాలా సహాయపడుతుందని నిపుణులు సూచించారు.

# చల్లగా ఉందని రోజంతా వేడి నీళ్లే తాగుతున్నారా..? ఏమౌతుందో తెలిస్తే..



శీతాకాలంలో రోజుకు ఎన్ని గ్లాసుల వేడి నీళ్లు తాగవచ్చు? రోజంతా వేడి నీళ్లు తాగడం సరైందేనా?ఒక రోజులో ఎంత వేడి నీరు తాగాలి? బరువు తగ్గాలన్నా లేదా కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందాలన్నా చాలా మంది ఎక్కువగా వేడి నీటిని ఆశ్రయిస్తారు. వేడి నీరు తాగడం ప్రయోజనకరమని నమ్ముతారు. అయితే ఒక రోజులో ఎంత వేడి నీళ్లు తాగాలి..రోజంతా వేడి నీరు త్రాగడం సరైనదేనా అనే విషయాలు తప్పక తెలుసుకోవాలి..చల్లగా ఉందని రోజంతా వేడి నీళ్లే తాగుతున్నారా..? ఏమౌతుందో తెలిస్తే..శీతాకాలంలో చలి వాతావరణం వల్ల మనం తక్కువ నీరు తాగుతాము. ఎందుకంటే చలి దాహాన్ని తగ్గిస్తుంది. కొన్నిసార్లు మనం పనిలో బిజీగా ఉండటం లేదా సోమరితనం వల్ల కూడా నీళ్లు తాగడం మర్చిపోతుంటాము.. కానీ మన శరీరాలకు వేసవిలో ఎంత హైడ్రేషన్ అవసరమో శీతాకాలంలో కూడా అంతే హైడ్రేషన్ అవసరమని తప్పక గుర్తించుకోవాలి. అందువల్ల చాలా మంది చలి కాలంలో వేడి నీళ్లు తాగాలని చెబుతుంటారు. అయితే, ప్రతిసారీ వేడి నీళ్లు తాగడం మంచిదేనా..? ఒక రోజులో ఎంత వేడి నీళ్లు తాగాలి..? ఇలాంటి సందేహాలకు నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ చూద్దాం%ౌశరీరానికి గోరువెచ్చని నీరు ఎందుకు అవసరం?:శీతాకాలంలో శరీర జీవక్రియ కొద్దిగా నెమ్మదిస్తుంది. చల్లటి నీరు తాగడం వల్ల శరీరం చల్లగా అనిపిస్తుంది. దానిని వెచ్చగా ఉంచడానికి ఎక్కువ శక్తి అవసరం. వెచ్చని లేదా గోరువెచ్చని నీరు శరీరానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. జలుబును నివారించడంలో కూడా సహాయపడుతుంది. చలికాలంలో వేడినీళ్లు తాగటం వల్ల శరీరం నిర్విషీకరణ మెరుగుపడుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. జీర్ణక్రియ బలపడుతుంది. గొంతు నొప్పి, జలుబు నుండి ఉపశమనం లభిస్తుంది.ఇవి కూడా చదవండిఇంట్లోనే ఈజీగా మీ బంగారు నగలు పాలిష్ చేసుకోవచ్చు! సింపుల్ టిప్స్ఆరోగ్యవంతుడైన వ్యక్తి రోజుకు 2.5 నుండి 3 లీటర్ల నీరు తాగాలని చెబుతున్నారు. శీతాకాలంలో మీరు ఈ నీటిని గోరువెచ్చగా లేదా కొద్దిగా వేడిగా తాగవచ్చు. అంటే రోజంతా 8 నుండి 10 గ్లాసుల వెచ్చని నీరు తాగొచ్చునని చెబుతున్నారు. కానీ ఇంత నీరు తాగడం అంటే మీరు ఒకేసారి ఎక్కువ మొత్తంలో తాగాలని కాదు. రోజంతా తక్కువ మొత్తంలో తాగుతూ ఉండాలి. కొన్ని సమయాల్లో కడుపు నిండా తాగాలి. ఉదాహరణకు.. ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగాలి. అదే, అల్పాహారం తర్వాత భోజనం మధ్య ఒకటి లేదా రెండు గ్లాసులు తాగొచ్చు. ఇక సాయంత్రం ఒక గ్లాసు. నిద్రపోయే 30 నిమిషాల ముందు ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగితే మంచి ఫలితం ఉంటుంది.రోజంతా వేడి నీళ్లు మాత్రమే తాగడం మంచిదేనా?:రోజంతా గోరువెచ్చని నీరు మాత్రమే తాగడం అందరికీ అవసరం లేదు. ఇది సరైనది కూడా కాదు. నీరు చాలా వేడిగా ఉంటే, అది అంతర్గత శరీర కణజాలాలను దెబ్బతీస్తుంది. గొంతు లేదా కడుపు లైనింగ్‌ను కాల్చేస్తుంది. వేడి నీటిని మరిగే కంటే గోరువెచ్చగా తాగడం మంచిది.చల్లగా ఉందని రోజంతా వేడి నీళ్లే తాగుతున్నారా..? ఏమౌతుందో తెలిస్తే..శీతాకాలంలో రోజుకు ఎన్ని గ్లాసుల వేడి నీళ్లు తాగవచ్చు? రోజంతా వేడి నీళ్లు తాగడం సరైందేనా?ఒక రోజులో ఎంత వేడి నీరు తాగాలి? బరువు తగ్గాలన్నా లేదా కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందాలన్నా చాలా మంది ఎక్కువగా వేడి నీటిని ఆశ్రయిస్తారు. వేడి నీరు తాగడం ప్రయోజనకరమని నమ్ముతారు. అయితే ఒక రోజులో ఎంత వేడి నీళ్లు తాగాలి..రోజంతా వేడి నీరు త్రాగడం సరైనదేనా అనే విషయాలు తప్పక తెలుసుకోవాలి..చల్లగా ఉందని రోజంతా వేడి నీళ్లే తాగుతున్నారా..? ఏమౌతుందో తెలిస్తే..చలి వాతావరణం వల్ల మనం తక్కువ నీరు తాగుతాము. ఎందుకంటే చలి దాహాన్ని తగ్గిస్తుంది. కొన్నిసార్లు మనం పనిలో బిజీగా ఉండటం లేదా సోమరితనం వల్ల కూడా నీళ్లు తాగడం మర్చిపోతుంటాము.. కానీ మన శరీరాలకు వేసవిలో ఎంత హైడ్రేషన్ అవసరమో శీతాకాలంలో కూడా అంతే హైడ్రేషన్ అవసరమని తప్పక గుర్తించుకోవాలి. అందువల్ల చాలా మంది చలి కాలంలో వేడి నీళ్లు తాగాలని చెబుతుంటారు. అయితే, ప్రతిసారీ వేడి నీళ్లు తాగడం మంచిదేనా..? ఒక రోజులో ఎంత వేడి నీళ్లు తాగాలి..? ఇలాంటి సందేహాలకు నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ చూద్దాం%ౌశరీరానికి గోరువెచ్చని నీరు ఎందుకు అవసరం?:శీతాకాలంలో శరీర జీవక్రియ కొద్దిగా నెమ్మదిస్తుంది. చల్లటి నీరు తాగడం వల్ల శరీరం చల్లగా అనిపిస్తుంది. దానిని వెచ్చగా ఉంచడానికి ఎక్కువ శక్తి అవసరం. వెచ్చని లేదా గోరువెచ్చని నీరు శరీరానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. జలుబును నివారించడంలో కూడా సహాయపడుతుంది. చలికాలంలో వేడినీళ్లు తాగటం వల్ల శరీరం నిర్విషీకరణ మెరుగుపడుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. జీర్ణక్రియ బలపడుతుంది. గొంతు నొప్పి, జలుబు నుండి ఉపశమనం లభిస్తుంది.ఇంట్లోనే ఈజీగా మీ బంగారు నగలు పాలిష్ చేసుకోవచ్చు! సింపుల్ టిప్స్ఆరోగ్యవంతుడైన వ్యక్తి రోజుకు 2.5 నుండి 3 లీటర్ల నీరు తాగాలని చెబుతున్నారు. శీతాకాలంలో మీరు ఈ నీటిని గోరువెచ్చగా లేదా కొద్దిగా వేడిగా తాగవచ్చు. అంటే రోజంతా 8 నుండి 10 గ్లాసుల వెచ్చని నీరు తాగొచ్చునని చెబుతున్నారు. కానీ ఇంత నీరు తాగడం అంటే మీరు ఒకేసారి ఎక్కువ మొత్తంలో తాగాలని కాదు. రోజంతా తక్కువ మొత్తంలో తాగుతూ ఉండాలి. కొన్ని సమయాల్లో కడుపు నిండా తాగాలి. ఉదాహరణకు.. ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగాలి. అదే, అల్పాహారం తర్వాత భోజనం మధ్య ఒకటి లేదా రెండు గ్లాసులు తాగొచ్చు. ఇక సాయంత్రం ఒక గ్లాసు. నిద్రపోయే 30 నిమిషాల ముందు ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగితే మంచి ఫలితం ఉంటుంది.రోజంతా వేడి నీళ్లు మాత్రమే తాగడం మంచిదేనా?:రోజంతా గోరువెచ్చని నీరు మాత్రమే తాగడం అందరికీ అవసరం లేదు. ఇది సరైనది కూడా కాదు. నీరు చాలా వేడిగా ఉంటే, అది అంతర్గత శరీర కణజాలాలను దెబ్బతీస్తుంది. గొంతు లేదా కడుపు లైనింగ్‌ను కాల్చేస్తుంది. వేడి నీటిని మరిగే కంటే గోరువెచ్చగా తాగడం మంచిది.

# వందేళ్లయినా కిడ్నీలు చెడిపోకుండా కాపాడే సూపర్ ఫుడ్..! కానీ, వాటి జోలికి అస్సలు పోవద్దు..

కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు తమ ఆహారంలో పుష్కలంగా ఆకుపచ్చ కూరగాయలను చేర్చు కోవాలి. కాలీఫ్లవర్, క్యాబేజీ, రెడ్ బెల్ పెప్పర్స్, వెల్లుల్లి వంటి తాజా కూరగాయలతో సహా వివిధ రకాల కాలానుగుణ రంగురంగుల పండ్లు, కూరగాయలను తీసుకోవాలి.. మీ కిడ్నీలు కలకాలం చెడిపోకుండా ఉండాలంటే ఎలాంటి ఆహారాలు తినకూడదు.. ఎలాంటి ఆహారాలు తీసుకోవాలి..? అనే వివరాలను తెలుసుకుందాం..వందేళ్లయినా కిడ్నీలు చెడిపోకుండా కాపాడే సూపర్ ఫుడ్..! కానీ, వాటి జోలికి అస్సలు పోవద్దు..ఉరుకులు పరుగుల ప్రస్తుత కాలంలో చాలామంది పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా కిడ్నీలకు సంబంధించిన వ్యాధులతో సతమతమవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మూత్రపిండాల (కిడ్నీలు) ఆరోగ్యం పై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. మనశరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటి.. ఇవి రక్తాన్ని వడపోసి శుద్ధి చేస్తాయి. వ్యర్థ పదార్థాలు, అదనపు నీటిని మూత్రం రూపంలో బయటకు పంపుతాయి. అలాగే, శరీరంలోని %జూ౦% స్థాయిలను, ఉప్పు స్థాయిలను నియంత్రిస్తాయి.. రక్తపోటు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పర్యవేక్షిస్తాయి.అయితే.. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మనం మన ఆహారం పట్ల శ్రద్ధ వహించాలి. ముందుగా, ఎక్కువ ఉప్పు, ఎక్కువ ప్రోటీన్ తినడం మానుకోవాలి.. ఎందుకంటే ఇవి మూత్రపిండాలపై చాలా ఒత్తిడిని కలిగిస్తాయని.. అని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.ఎల్లప్పుడూ సమతుల్య ఆహారం తీసుకోండి. ఆపిల్, బెర్రీస్, పైనాపిల్, నారింజ %-% ఇతర కాలానుగుణ పండ్లు వంటి తాజా పండ్లను చేర్చుకోండి. ఈ పండ్లలో పొటాషియం తక్కువగా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫైబర్ %-% విటమిన్లు సమృద్ధిగా ఉండే ఈ పండ్లు వాపును తగ్గిస్తాయి. ఇంకా మూత్రపిండాల కణాలను రక్షిస్తాయి.కిడ్నీ రోగులు తమ ఆహారంలో పుష్కలంగా ఆకుపచ్చ కూరగాయలను చేర్చుకోవాలి. కాలీఫ్లవర్, క్యాబేజీ, రెడ్ బెల్ పెప్పర్స్, వెల్లుల్లి వంటి తాజా కూరగాయలతో సహా వివిధ రకాల రంగు రంగుల కూరగాయలను తినండి.మీరు మీ రోజువారీ ఆహారంలో తృణధాన్యాలను కూడా చేర్చుకోవాలి. చిప్స్, ఇన్‌స్టంట్ నూడుల్స్ %-% ప్యాక్ చేసిన జ్యూస్‌లు వంటి ఎక్కువగా ప్యాక్ చేయబడిన ఆహారాలు.. ఫ్యాక్టరీలో తయారు చేసిన ఆహారాలను నివారించండి.. ఎందుకంటే అవి మూత్రపిండాలు %-% శరీరం రెండింటికీ హానికరం.. మీ మూత్రపిండాలు ఇప్పటికే బలహీనంగా ఉంటే, ప్రత్యేక శ్రద్ధ, ఆహార నియంత్రణ అవసరం. కాబట్టి, మీరు వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించి మంచి ఆహార ప్రణాళికను ప్లాన్ చేసుకోవాలి.వందేళ్లయినా కిడ్నీలు చెడిపోకుండా కాపాడే సూపర్ ఫుడ్..! కానీ, వాటి జోలికి అస్సలు పోవద్దు..కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు తమ ఆహారంలో పుష్కలంగా ఆకుపచ్చ కూరగాయలను చేర్చుకోవాలి. కాలీఫ్లవర్, క్యాబేజీ, రెడ్ బెల్ పెప్పర్స్, వెల్లుల్లి వంటి తాజా కూరగాయలతో సహా వివిధ రకాల కాలానుగుణ రంగురంగుల పండ్లు, కూరగాయలను తీసుకోవాలి.. మీ కిడ్నీలు కలకాలం చెడిపోకుండా ఉండాలంటే ఎలాంటి ఆహారాలు తినకూడదు.. ఎలాంటి ఆహారాలు తీసుకోవాలి..? అనే వివరాలను తెలుసుకుందాం..ఉరుకులు పరుగుల ప్రస్తుత కాలంలో చాలామంది పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా కిడ్నీలకు సంబంధించిన వ్యాధులతో సతమతమవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో




మూత్రపిండాల (కిడ్నీలు) ఆరోగ్యం పై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. మనశరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటి.. ఇవి రక్తాన్ని వడపోసి శుద్ధి చేస్తాయి. వ్యర్థ పదార్థాలు, అదనపు నీటిని మూత్రం రూపంలో బయటకు పంపుతాయి. అలాగే, శరీరంలోని స్థాయిలను, ఉప్పు స్థాయిలను నియంత్రిస్తాయి.. రక్తపోటు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పర్యవేక్షిస్తాయి.అయితే.. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మనం మన ఆహారం పట్ల శ్రద్ధ వహించాలి. ముందుగా, ఎక్కువ ఉప్పు, ఎక్కువ ప్రోటీన్ తినడం మానుకోవాలి.. ఎందుకంటే ఇవి మూత్రపిండాలపై చాలా ఒత్తిడిని కలిగిస్తాయని.. అని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.ఎల్లప్పుడూ సమతుల్య ఆహారం తీసుకోండి. ఆపిల్, బెర్రీస్, పైనాపిల్, నారింజ %-% ఇతర కాలానుగుణ పండ్లు వంటి తాజా పండ్లను చేర్చుకోండి. ఈ పండ్లలో పొటాషియం తక్కువగా ఉంటుంది. యాంటీఆక్సి డెంట్లు అధికంగా ఉంటాయి. ఫైబర్ %-% విటమిన్లు సమృ ద్ధిగా ఉండే ఈ పండ్లు వాపును తగ్గిస్తాయి. ఇంకా మూత్ర పిండాల కణాలను రక్షిస్తాయి.కిడ్నీ రోగులు తమ ఆహారం లో పుష్కలంగా ఆకుపచ్చ కూరగాయలను చేర్చు కోవాలి.

# తల్లిదండ్రులకు బిగ్ అలర్ట్.. చిన్నారులకు షుగర్ వ్యాధి ముప్పు.. ఇలా చేస్తే వెంటనే..




గతంలో పెద్దవారికి మాత్రమే వచ్చే డయాబెటిస్, ఇప్పుడు మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చిన్నారులను వెంటాడుతోంది. కేవలం 8-10 ఏళ్ల పిల్లల్లోనూ ఊబకాయం, డయాబెటిస్ లక్షణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. స్క్రీన్ టైమ్ పెరుగుదల, ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగం, నిద్రలేమి, జన్యువులు దీనికి ప్రధాన కారణాలు. సరైన చర్యలతో ఈ ప్రమాదకర పరిస్థితిని నివారించవచ్చు.తల్లిదండ్రులకు బిగ్ అలర్ట్.. చిన్నారులకు షుగర్ వ్యాధి ముప్పు.. ఇలా చేస్తే వెంటనే..గతంలో 40 ఏళ్లు దాటిన వారికి మాత్రమే వస్తుందనుకున్న డయాబెటిస్ ఇప్పుడు దేశంలోని చిన్నారులను వణికిస్తోంది. షాకింగ్ ఏమిటంటే.. కేవలం 8, 9, 10 ఏళ్ల పిల్లల్లోనూ ఊబకాయం, ప్రీడయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్ లక్షణాలు బయటపడడం ఆందోళన కలిగిస్తుంది. మారిన మన జీవనశైలి, ఫుడ్ అలవాట్లు, ఎక్కువ స్క్రీన్ సమయం, మన జన్యువులే ఈ పెను మార్పుకు కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతీయ పిల్లలు ఎదుర్కొంటున్న ఈ షుగర్ సునామీపై పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.బాల్య ఊబకాయం ఎందుకు పెరుగుతోంది?సీనియర్ శిశువైద్యుడు డాక్టర్ రవి మాలిక్ ప్రకారం.. గత దశాబ్దంలో భారతీయ పిల్లల జీవన విధానం పూర్తిగా మారిపోయింది. తక్కువ శారీరక శ్రమ, అల్ట్రా-ప్రాసెస్ చేసిన ఆహారాల వినియోగం పెరగడం, ఎక్కువ స్క్రీన్ సమయం %-% ఇవన్నీ కలిసి ఈ ఆరోగ్య సంక్షోభానికి కారణమవుతున్నాయి.విషపూరిత కేలరీల దాడిఎక్కువ కేలరీలునేటి పిల్లలు ఎక్కువగా ప్యాక్ చేసిన స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్, చక్కెర కలిపిన డ్రింక్స్ తీసుకుంటున్నారు. వీటిలో పోషకాలు తక్కువ, కేలరీలు చాలా ఎక్కువ. ఇలాంటి ఆహారం శరీరంలో చక్కెరను నియంత్రించే ఇన్సులిన్ హార్మోన్ సరిగ్గా పనిచేయకుండా చేస్తుంది.స్క్రీన్ టైమ్‌వీడియో గేమ్‌లు, ఆన్‌లైన్ క్లాసులు, మొబైల్ రీల్స్ చూడటం వంటి వాటికి ఎక్కువ సమయం కేటాయించడం వల్ల ఆరుబయట ఆడుకునే సమయం పూర్తిగా తగ్గిపోయింది. శారీరక శ్రమ తగ్గితే, జీవక్రియ దెబ్బతిని, బరువు త్వరగా పెరుగుతారు.సరైన నిద్ర లేకపోవడంపిల్లలకు ఆరోగ్యకరమైన నిద్ర చాలా అవసరం. రాత్రిళ్లు ఆలస్యంగా పడుకోవడం లేదా నిద్ర పట్టకపోవడం వల్ల హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. ఇది పొట్ట చుట్టూ కొవ్వును పెంచి, చిన్న వయసులోనే షుగర్ వ్యాధి వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.జన్యువులుజిమన భారతీయ పిల్లలకు సహజంగానే పొట్ట చుట్టూ కొవ్వు పెరుగుతంది. పాశ్చాత్య పిల్లలతో పోలిస్తే, తక్కువ బరువు పెరిగినా కూడా వీరికి ఇన్సులిన్ నిరోధకత త్వరగా వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న బరువు పెరుగుదల కూడా ప్రీడయాబెటిస్‌కు దారితీయవచ్చు.ఒత్తిడికి ఆహారంచదువుల ఒత్తిడి, తల్లిదండ్రులతో గడిపే సమయం తగ్గడం వంటి కారణాల వల్ల చాలా మంది పిల్లలు తమ భావోద్వేగాలను నియంత్రించుకోవడానికి చక్కెర లేదా ఉప్పగా ఉండే స్నాక్స్ తింటూ ఉంటారు.హెచ్చరిక సంకేతాలుమీ పిల్లల్లో అధిక బరువు ఉంటే లేదా ఈ కింది లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి:తరచుగా అలిసిపోవడం.ముఖ్యంగా బొడ్డు చుట్టూ కొవ్వు పెరగడం.మెడ, చంకల చుట్టూ చర్మం నల్లగా మారడం.మామూలు కంటే ఎక్కువ దాహం లేదా ఆకలి వేయడం.ఆటల పట్ల ఆసక్తి తగ్గడం.తీసుకోవాల్సిన చర్యలుఈ ప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కోవడానికి తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలి. క్రీడలు తప్పనిసరి: రోజుకు కనీసం 45 నుంచి 60 నిమిషాలు ఆరుబయట పరిగెత్తడం, సైకిల్ తొక్కడం, ఆటలు ఆడటం తప్పనిసరి చేయాలి.ప్రాసెస్ ఫుడ్: చిప్స్, బిస్కెట్స్, చాక్లెట్లకు బదులు పండ్లు, నట్స్, పెరుగు, ఇంట్లో చేసిన ఆరోగ్యకరమైన స్నాక్స్ ఇవ్వాలి.డ్రింక్స్: సోడా, ఎనర్జ డ్రింక్స్ వంటి వాటికి బదులు నీరు మాత్రమే తాగేలా ప్రోత్సహించాలి.సరైన నిద్ర: రాత్రి 10 గంటల కంటే ముందే పిల్లలు పడుకునేలా కచ్చితమైన సమయాన్ని పాటించాలి.క్రమం తప్పకుండా పిల్లల బరువు, రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్‌ను పరీక్షించుకోవాలి.సరైన ఆహారం, చురుకైన జీవనం, సకాలంలో వైద్య సలహాతో ఈ సమస్యను పరిష్కరించవచ్చని వైద్యులు భరోసా ఇస్తున్నారు. నేటి ఆరోగ్యకరమైన అలవాట్లే రేపటి తరానికి మంచి భవిష్యత్తును అందిస్తాయి.

# ఒక్క దెబ్బతో గుట్ట లాంటి పొట్ట మటాష్.. పెరుగుతో ఇవి కలిపి తింటే కొవ్వు వెన్నలా కరుగుతుందట..



చాలా మంది తమ పెరుగుతున్న బరువును తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. కానీ వారు ఎంత ప్రయత్నించినా, వారు ఆశించిన ఫలితాలను పొందలేరు. అటువంటి పరిస్థితిలో, వ్యాయామంతో పాటు కడుపు - నడుము చుట్టూ కొవ్వును తగ్గించే కొన్ని ఆహారాలను తినడం ప్రారంభించడం చాలా ముఖ్యం. పెరుగు సహాయంతో, మీరు బరువు తగ్గడమే కాకుండా అనేక ఇతర శరీర సమస్యలను కూడా నయం చేయవచ్చు..ప్రస్తుత కాలంలో చాలా మంది అధిక బరువు (ఊబకాయం) తో బాధపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పెరుగుతున్న బరువును తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. మంచి జీవనశైలిని అవలంభించడంతోపాటు.. మంచి డైట్ పై దృష్టిసారిస్తారు. కానీ, చివరకు వారు ఎంత ప్రయత్నించినా, ఆశించిన ఫలితాలను పొందలేరు. అటువంటి పరిస్థితిలో, వ్యాయామంతో పాటు కడుపు, నడుము చుట్టూ కొవ్వును తగ్గించే కొన్ని ఆహారాలను తినడం ప్రారంభించడం చాలా ముఖ్యం. పెరుగు సహాయంతో, మీరు బరువు తగ్గడమే కాకుండా అనేక ఇతర శరీర సమస్యలను కూడా నయం చేసుకోవచ్చంటున్నారు డైటీషియన్లు.. ఎలాగో ఈ కథనంలో తెలుసుకుందాం..పెరుగు %-% అవిసెగింజలు..పెరుగు తినడం వల్ల పేగులు శుభ్రపడతాయి. మలబద్ధకంతో బాధపడుతుంటే, పెరుగు తినడం వల్ల ప్రేగు కదలికలు సులభతరం అవుతాయి. పెరుగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇది మంచి బ్యాక్టీరియాను పెంచడం ద్వారా జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది.అవిసె గింజలు చాలా చిన్నగా కనిపించవచ్చు.. కానీ అవి సూపర్ ఫుడ్స్ లాగా పనిచేస్తాయి. అవి మన శరీర పెరుగుదలకు కూడా చాలా అవసరం. ఈ విత్తనాలలో అనేక పోషకాలు కనిపిస్తాయి. ఇవి శరీరానికి అన్ని విధాలుగా ప్రయోజనం చేకూరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవిసె గింజలు ఫైబర్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ఆరోగ్యకరమైన ప్రోటీన్లు, ఫినోలిక్ సమ్మేళనాలు, ఖనిజాలకు మంచి మూలం.. అందుకే.. అవిసె గింజలను రోజువారీ ఆహారంలో సులభంగా చేర్చవచ్చు.

# బొప్పాయిని అరటి పండుతో కలిపి తింటే ఏమవుతుందో తెలుసా?



అరటిపండు, బొప్పాయి ఈ రెండు రకాల పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటి ఆరోగ్య ప్రయోజనాలు ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఆరోగ్య నిపుణులు కూడా ఈ రెండు పండ్లను ఎక్కువగా తినాలని చెబుతుంటారు. అంతేకాకుండా ఈ రెండూ పండ్లు అన్ని చోట్ల అందరికీ అందుబాటులో ఉంటాయి. అయితే ఈ పండ్లు వేర్వేరుగా..బొప్పాయిని అరటి పండుతో కలిపి తింటే ఏమవుతుందో తెలుసా?అరటిపండు, బొప్పాయి ఈ రెండు రకాల పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటి ఆరోగ్య ప్రయోజనాలు ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఆరోగ్య నిపుణులు కూడా ఈ రెండు పండ్లను ఎక్కువగా తినాలని చెబుతుంటారు. అంతేకాకుండా ఈ రెండూ పండ్లు అన్ని చోట్ల అందరికీ అందుబాటులో ఉంటాయి. అయితే ఈ పండ్లు వేర్వేరుగా

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710